సమగ్ర సమాచార పత్రిక

www.mudranews.in

# ముద్ర

హైదరాబాద్
శనివారం, 07.02.2026

www.mudranews.in | @mudranews

సంపుటి:13 సంచిక: 107
పేజీలు: 12 వెల: రూ. 5


# అర్జున్..



## ఆకాశంలో భారత గూఢచారి

- శత్రువుల స్థావరాలను పసిగట్టే ఆకాశ రాజు
- ఇంటెలిజెన్స్ వ్యవస్థలో కీలకంగా గద్ద
- పాక్, చైనా దేశాలకు పక్కలో బల్లెంగా మారిన తీరు

దీనిపేరు అర్జున్.. గూడచారి గద్ద. మన దేశ సైనిక వ్యవస్థకు అండగా, శత్రువు స్థావరాలపై కన్నేసి, శత్రువుల కదలికలను, శత్రుదేశాల డ్రోన్ల కదలికలను పసిగట్టి నిర్వీర్యం చేసే ఆకాశ రాజు ఈడేగ. మన దేశ సైన్యానికి గూడచారి గద్దలు ఉన్నాయి. వాటిలో ఎలక్ట్రానిక్ సదుపాయాలతో ఉండే గద్ద అర్జున్ ఇదే

## పాలమూరులో బిగ్ ఫైట్

మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే మధ్య మాటల యుద్ధం



- అభివృద్ధి పనులునిలిచిపోయాయని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కంటతడి
- శ్రీనివాస్ గౌడ్ యాక్షన్ కింగ్ అంటున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి
- తెలంగాణ ఉద్యమకారులను అక్రమ కేసులతో జైలుకు పంపిన ఘనుడు శ్రీనివాస్: ఎమ్మెల్యే

10

## రెండేళ్లలో ₹20వేల కోట్లు

క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో లో డిప్యూటీ సీఎం భట్టి




- ఈ మహానగరం ప్రపంచంలో మేటి నగరాలతో పోటీ పడుతుంది
- 27 మున్సిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం
- మా పాలనలో ప్రజా విశ్వాసం, ప్రజాసంస్థలపై నమ్మకాన్ని పునరుద్ధరిస్తున్నాం

10

# కేసీఆర్, కేటీఆర్‌ను కాపాడుతున్నది కిషన్ రెడ్డి

నిజామాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

- కేసీఆర్ కు ఆయన దత్త పుత్రుడిగా మారారు
- గులాబీ బాస్ ను కేసుల నుంచి తప్పిస్తున్నాడు
- కేసీఆర్ ను శిక్షించాలన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ బొక్కలో దాక్కున్నారు?
- కేసీఆర్, హరీశ్ రావుకు జైలు శిక్ష పడేలా చూస్తామని తప్పించుకుంటున్నారు
- వారిని చర్లపల్లి జైల్ లో పెట్టకుండా ఎవరు అడ్డుకుంటున్నారూ..?
- బీజేపీ, బీఆర్ఎస్ కు ఓటేస్తే మూసీలో వేసినట్టే
- నిజామాబాద్ కు ఎయిర్ పోర్టు తీసుకువస్తా






**ముద్ర, నిజామాబాద్:**
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి... మాజీ సీఎం కేసీఆర్ కు రక్షణ కవచంలా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు దత్తత పుత్రుడిగా మారి గులా బీ బాస్ ను కాపాడుతున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి కల్వకుంట్ల కిషన్ రావుగా మారారని ఎద్దేవా చేశారు. కిషన్ రెడిని జనజీవన స్రవంతిలోకి తీసు కురావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు సూచించారు. మీ పక్కన కూర్చున్న కిషన్ రెడ్డి కేసీఆర్ ను ఎందుకు కాపాడుతున్నాడో సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. ప్రజా పాలన – ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం బర్దిపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్య టించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు మిగతా 02లో

## 9వ తేదీ నుంచి అక్రిడిటేషన్ కార్డులకు దరఖాస్తులు

జీవో నెం.252 రిలీజ్


GOVERNMENT OF TELANGANA
INFORMATION AND PUBLIC RELATIONS DEPARTMENT :: HYDERABAD

Hence, after formation of District Media Accreditation Committee you are requested to follow the guidelines given in the GO's at references cited and issue the accreditation cards to the eligible Working Journalists. The two G.O's are enclosed with this letter for necessary action.

Yours faithfully,
Sd/- Ch. Priyanka
Spl. Commissioner

Copy to RJD, Multi Zone- I / RJD, Multi Zone-II
CIE, Hyderabad
RIE, Hqrs. / RIE, I&II
All DPRO's

//f.b.o//

Addl. Director (FAC)

- అక్రిడిటేషన్ కోటాలో కూడా మహిళా జర్నలిస్టులకు ప్రాధాన్యత

03



## కోటి పరిహారం ఇస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

- సిగాచీ మృతుల కుటుంబాలకు పరిహారం ఇవ్వడంతో కాంగ్రెస్ వైఫల్యం
- పథకాలు అమలుపై ప్రశ్నిస్తే బూతులతో సమాధానం
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి హరీశ్ రావు

03

## అండర్-19 వన్డే వరల్డ్ కప్ మనదే

యువ భారత్ సూపర్ 'సిక్సర్'

02



## ఒక్కడే చాలు

అండర్-19 వరల్డ్ కప్ ఫైనల్‌లో చరిత్ర రాసిన వైభవ్ సూర్య

ఇంగ్లాండ్‌తో ఫైనల్‌లో 80 బంతుల్లో 175 పరుగులు.. ప్రపంచ రికార్డు

11

# హైకోర్టులో సీఎంకు చుక్కెదురు

క్రిమినల్ కేసుల క్వాష్ పిటిషన్ తిరస్కరణ

- తనపై నమోదైన క్రిమినల్ కేసులు కొట్టివేయాలని హైకోర్టులో సీఎం పిటిషన్
- కేసు విచారణ దశలో ఉన్నందున ఇప్పుడు కొట్టివేయలేమన్న ధర్మాసనం
- అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేసిన వ్యాఖ్యలే కేసులకు కారణం
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఫిర్యాదుతో నమోదు అయిన కేసులు
- తదుపరి విచారణ 21కి వాయిదా వేసిన హైకోర్టు



**ముద్ర, తెలంగాణ బ్యూరో:**
సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో చుక్కె దురైంది. గతంలో తనపై నమోదైన క్రిమి నల్ కేసులను కొట్టివేయాలని కోరుతూ ఆ యన హైకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పి టిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ వివాదానికి సంబంధించిన తదుపరి విచారణను కోర్టు 21వ తేదీకి వాయిదా వేసింది. సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్య క్షుడిగా ఉన్న సమయంలో 2023లో జరి గిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో భూపా లపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో రే వంత్ వ్యాఖ్యలు మిగతా 02లో




- ఆతిథ్యమిస్తున్న భారత్-శ్రీలంక
- బరిలోకి దిగుతున్న 20 దేశాల జట్లు
- తొలి రోజు 3 మ్యాచ్‌లు
- పాకిస్తాన్‌తో ఢీకొట్టనున్న నెదర్లాండ్స్
- విండీస్ స్కాట్లాండ్ మ్యాచ్
- అమెరికాతో టీమిండియా ఢీ

11

## నేటి నుంచే T20 సమరం

క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్–2026 సమరం రేపటి నుంచి ప్రారంభం కానుంది. భారత్–శ్రీలంక సంయుక్త ఆతిథ్యంలో జరగనున్న ఈ మెగా టోర్నీలో 20 దేశాల జట్లు బరిలోకి దిగుతున్నాయి. తొలి రోజే మూడు హోరాహోరీ మ్యాచ్‌లతో ప్రపంచ క్రికెట్ పండుగకు తెరలేవనుంది.



## మూడు వారాలు దాటితే ధిక్కరణ చర్యలు

అసెంబ్లీ స్పీకర్‌కు సుప్రీంకోర్టు అల్టిమేటం

- పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ మరోసారి వాయిదా
- స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను వివరించిన ప్రభుత్వ న్యాయవాది
- ఇద్దరు ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుపై ఆధారాలు సమర్పించిన బీఆర్ఎస్ తరపు లాయర్

03

## నా వాళ్లే నా గొంతు కోద్దామని చూస్తున్నరు



- పార్టీ మారిన ఎమ్మెల్యేలకే ప్రాధాన్యత
- మున్సిపల్ ఎన్నికల్లో నా వాళ్లకు టికెట్లు తక్కువ ఇచ్చారు
- సీఎంపై కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి అసహనం

09

## బిజెపిని గెలిపిస్తే నిధులు తెస్తా

కరీంనగర్ ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్



03

- బజార్ల అప్పు పుట్టని వ్యక్తిని నమ్ముకుంటే ఏం లాభం?
- నిధులు ఎక్కడి నుండి తీసుకొస్తారు? ఎట్లా అభివృద్ధి చేస్తారు?
- బీఆర్ఎస్ పాలనలో దోపిడీలు, కబ్జాలు తప్ప ప్రజలకు చేసిందేమిటి?

## ఉద్యమ ద్రోహులకు కొమ్ముకాస్తోన్న బీజేపీ

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

03

- తెలంగాణ అస్తిత్వాన్ని, ఉద్యమ స్ఫూర్తిని కించపరిచే శక్తులతో దోస్తీ
- జనసేనతో బీజేపీ పొత్తుపై నిలదీత
- గౌరవెల్లి ప్రాజెక్టు, ఇండస్ట్రియల్ పార్క్‌తో హుస్నాబాద్ అభివృద్ధి
- ప్రజా పాలన పథకాలే కాంగ్రెస్ బలం



# సాఫ్ట్‌వేర్ జాబ్‌లకు ముగింపా?

ఏఐతో ఐటీ రంగంలో మొదలైన భారీ ప్రకంపనలు!



- 6–12 నెలల్లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు ప్రత్యామ్నాయంగా AI
- ఆంథ్రోపిక్ CEO డారియో అమోడై చేసిన వ్యాఖ్యలు కలకలం
- AI ఏజెంట్ డెమోతో ఇండియన్ IT స్టాక్స్ కుప్పకూలిన వేళ
- ఐదేళ్లలో 50% ఉద్యోగాలు కనుమరుగయ్యే అవకాశం

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అంటే కేవలం కోడ్ రాసే వ్యక్తి మాత్రమే అనే కాలం చెల్లిపోతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రపంచాన్ని శాసిస్తున్న తరుణంలో, ఐటీ రంగం పునాదులు కదులుతున్నాయి. 'రాబోయే ఏడాది కాలంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల అవసరం లేకుండానే కోడింగ్ నుంచి డిప్లాయ్‌మెంట్ వరకు అన్నీ ఏఐ ఏజెంట్లే చూసుకుంటాయి' అని ఆంత్రోపిక్ సీఈవో డారియో అమోడై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఐటీ ప్రపంచంలో భూకంపాన్ని సృష్టిస్తున్నాయి.

09

## గద్దర్ ఆలోచనలు అమలు చేస్తాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



- ఉగాది రోజున ఘనంగా గద్దర్ అవార్డులు
- గద్దర్ ఫిలిం అవార్డుల సినిమా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభం

09



## బిలియనీర్లు.. వారు తినే ఆహారం



ఎలోన్ మస్క్

సాధారణంగా సింపుల్ ఫుడ్‌నే ఇష్టపడతాడు; BBQ, డైట్ కాక్ అతనికి ఫేవరెట్. టైమ్ సేవ్ కోసం కొన్నిసార్లు భోజనం స్కిప్ చేస్తారట.

# కేసీఆర్, కేటీఆర్‌ను కాపాడుతున్నది కిషన్‌రెడ్డే

(మొదటి పేజీ తరువాయి)

శ్రీకారం చుట్టిన ఆయన అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. కాళేశ్వరం అవినీతిలో ఆరోపణలు ఎదుర్కొంటోన్న మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీస్ రావును కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎప్పుడు అరెస్ట్ చేస్తాయో బీజేపీ నాయకులు చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్, హరీష్ రావును జైలు లో పెట్టి చిప్ప కూడు తినిపించాలని చెబుతోన్న నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్.. తన ప్రశ్నకు సమాధానం చెప్పాలన్నారు. ప్రధాని మోడీ దగ్గర పరపతి లేదు. ఆయనతో జిల్లాకు కూడా ఏం ఉపయోగం లేదు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేస్తే.. అది తప్పకుండా వృథా అవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసే వారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. గాడిదకు గడ్డి వేసి.. ఆవుకు పాలు పిండితే ఎలా వస్తాయని అడిగారు. మన బస్తీ, మన కాలనీ అభివృద్ధి జరుగాలంటే మనోడే గెలవాలని అన్నారు.నిజామాబాద్ ఎంపీగా రెండుసార్లు గెలిచిన ధర్మపురి అర్వింద్.. తన నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశాడో చెప్పాలని డిమాండ్ చేశా



రు. నిజామాబాద్ గల్లీలో మోరీలు తీయాలంటే మోదీ అవసరమా..? అని సెటైర్లు వేశారు. స్మార్ట్ సిటీ చేయలేకపోయిన బీజేపీకి మున్సిపల్ ఎన్నికల్లో ఎందుకు ఓట్లు వేయాలని నిలదీశారు. ధర్మపురి అర్వింద్‌తో పాటు మొత్తం బీజేపీ ఎంపీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. నిజామాబాద్ ప్రజలు అర్వింద్ కు ఓట్లు వేసి గెలిపిస్తే.. కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయాడని విమర్శించారు. ధర్మపురి అర్వింద్‌తో సహా ఏ ఒక్క బీజేపీ ఎంపీకి కూడా కేంద్ర నేతల దగ్గర బలంగా మాట్లాడే దమ్ము లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎక్కడ నిధులు కావాలన్నా స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ శాఖ మంత్రినైనా తన దగ్గరకు రావాలన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఆ నిధులు ఇచ్చే బాధ్యత తనదన్నారు. నిజామాబాద్ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత కూడా తనదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఇతర పార్టీలకు ఓటు వేస్తే అభివృద్ధి సాధ్యం కాదన్నారు. కార్పొరేటర్లు, కౌన్సిలర్లు మనోళ్లు గెలవాలనీ అప్పుడే పనులు జరుగుతాయన్నారు. బంగారం లాంటి అవకాశాన్ని నిజామాబాద్ ప్రజలు వదులుకోవద్దని కోరారు. నిజామాబాద్ లో కాంగ్రెస జెండా ఎగరాల్సిందేనన్నారు. కార్పొరేషన్ లో బీజేపీ ఓట్లు అడగాలంటే నిజామాబాద్ ను స్మార్ట్ సిటీ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఓటు అడిగే హక్కు బీజేపీ కి లేదన్నారు. రాష్ట్రంలో బీజేపీని బొంద పెట్టాల్సిందేన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేసినా, బీఆర్ఎస్ కు ఓటు వేసినా ఓటు మూసీలో వేసినట్లేనని ఎద్దేవా చేశారు. వరంగల్, ఆదిలాబాద్ కు ఎయిర్ పోర్టు తెచ్చామన్న సీఎం.. నిజామాబాద్ కు ఎయిర్ పోర్టు తీసుకువచ్చే బాధ్యత తమదేనన్నారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్మించి కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరపడంతో పాటు ఆ నివేదికపై శాసనసభ సభలో చర్చ పెట్టి దాన్ని సీబీఐకి ఇచ్చామన్నారు. అయినా ఇప్పటి వరకు సీబీఐ పట్టించుకోలేదని ఆరోపించారు. కేసీఆర్, హరీశ్ రావుకు జైలు శిక్ష పడేలా చూడాల్సిన కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏ బొక్కలో దాక్కున్నారని నిలదీశారు. వారిని చర్లపల్లి జైలులో పెట్టకుండా ఎవరు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ విషయంలో ధర్మపురి అర్వింద్ ఎందుకు మాట్లాడడం లేదన్నారు. కిషన్ రెడ్డి కేసీఆర్‌ను ఏ రకంగా కాపాడుతున్నాడో తెలియడం లేదా..? అని చురకలంటిచారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలని బీజేపీ డిమాండ్ చేస్తే ఆరు నెలల క్రితమే తాము అసెంబ్లీలో తీర్మాణం చేశామన్నారు. అయినా ఇంత వరకు బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయలేదని ధర్మపురి అర్వింద్‌ను ప్రశ్నించారు. సీబీఐకి ఇస్తే.. కేసీఆర్‌ను 48 గంటల్లో అరెస్ట్ చేస్తామన్న కిషన్ రెడ్డి ఎక్కడ దాక్కున్నాడని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌కు

### రేవంతుద్దీన్ అని పిలిచినా అభ్యంతరం లేదు

బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తనను రేవంతుద్దీన్ పేరుతో పిలిచారని సీఎం చెప్పారు. అలా పిలిచినా తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అన్నికులాలు, మతాలను సమన్వయం చేసుకుని అభివృద్ధి పథం వైపు తీసుకువెళ్తానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 రాష్ట్రంగా తయారు చేస్తానని చెప్పారు. బ్రిటిష్ దొరల పాలన తర్వాత వందేళ్ల వరకు బీసీ కులగణన జరగలేదన్న సీఎం.. కులగణన చేసినందుకు గతంలో మహేష్ కుమార్ గౌడ్ తనను రేవంత్ గౌడ్ అని పిలిచిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. అయితే ఆ సమయంలో తాను దాన్ని సంతోషంగా స్వీకరించానని చెప్పారు. ఆ తర్వాత ఎస్సీ వర్గీకరణ కు శాశ్వత పరిష్కారం చూపిన తర్వాత మంత్రి దామోదర రాజనర్సింహ తనను రేవంత్ మాదిగ అని సంబోదించారన్నారు. దానికీ తాను సంతోషపడ్డానన్నారు. పార్టీలో 30 ఏళ్లు కాంగ్రెస్ కార్యకర్తగా పని చేసిన వాకిటి శ్రీహరిని మంత్రి ని చేస్తే ముదిరాజ్ వర్గం తనను రేవంత్ ముదిరాజ్ అని వ్యాఖ్యానించిందన్నారు. అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్యసభ కు పంపిస్తే తనను రేవంత్ యాదవ్ అని పిలిస్తే సంతోషపడ్డానన్నారు. స్వర్ణ దేవాలయాన్ని నిర్మిస్తాన్నందుకు సర్దార్ రేవంత్ సింగ్ అని నన్ను సిక్కు సోదరులు పిలిచారన్నారు. ఎవరు ఎన్ని రకాలుగా పిలిచినా తాను పాజిటివ్ స్వీకరించి ముందుకు వెళ్తానన్నారు. అన్ని కులాలు మతాలు తనకు సమానం అన్నారు.

## వైభవ్ సూర్య వంశీ
# ఇప్పుడు ఇతడే ఓ ట్రెండ్

భారతీయులు ఎవరినైనా ప్రేమిస్తే గుండెల్లో స్థానం ఇస్తారు. ఆ ప్రేమ పెరిగిపోతే గుడి కూడా కట్టేస్తారు. ఇప్పుడు యువభారత్లో సంచలన ఆటగాడు వైభవ్ సూర్య వంశీ కి అభిమానులు కచ్చితంగా గుడి కడతారు. ఇందులో ఏమాత్రం అనుమానం లేదు..

ఐపీఎల్ లో ఆడుతున్నప్పుడు రాజస్థాన్ జట్టు తరుపున సెంచరీ చేశాడు వైభవ్ సూర్య వంశీ. కేవలం 14 సంవత్సరాలు దాటని వయసులో అతడు ఆ ఘనత అందుకున్నాడు. ప్రపంచ స్థాయి మేటి బౌలర్లను ఓడించి సత్తా చూపించాడు. తద్వారా తను ఎంత ప్రమాదకరమైన ఆటగాడినో నిరూపించాడు.

అండర్ 19 వరల్డ్ కప్ లో ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన ఫైనల్ మ్యాచ్లో ఏకంగా 175 పరుగులు చేశాడు వైభవ్ సూర్య వంశీ. ఈ మ్యాచ్లో ఆరోన్ జార్జ్ (9) వికెట్ త్వరగానే కోల్పోయినప్పటికీ.. వైభవ్ సూర్య వంశీ ప్రారంభంలో నెమ్మదిగా ఆడినప్పటికీ.. ఆ తర్వాత అతడు తన అసలు సిసలైన ఆటను ప్రదర్శించాడు. తద్వారా భారత జట్టు స్కోరును రాకెట్ వేగానికి మించి దూసుకు వెళ్లేలా చేశాడు. ఒక్కో ఓవర్ లో 12 పరుగులకు మించి రన్ రేట్ ఉండేలా చూసుకున్నాడు. తద్వారా భారత్ ఏకంగా 411 పరుగులు చేసింది.

ఫైనల్ మ్యాచ్లో 300 కు మించి పరుగుల లక్ష్యం ఉంటేనే టీమ్ ఇండియా గెలుస్తుందని వైభవ్ సూర్య వంశీ కి తెలుసు. ఆఫ్ఘనిస్తాన్ జట్టుతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్లో టీమిండియా అంతటి లక్ష్యాన్ని ఎలా ఫినిష్ చేసింది కూడా అతడికి తెలుసు. అందువల్లే ఇంగ్లాండ్ జట్టు ఎదుట అంతకు మించిన భారీ లక్ష్యం ఉండాలని వైభవ్ సూర్య వంశీ



భావించాడు. దానికి తగ్గట్టుగానే బ్యాటింగ్ చేశాడు. ఏకంగా 175 పరుగులు చేశాడు.

ఫైనల్ మ్యాచ్లో ఒకానొక దశలో 17 బంతుల్లో 15 పరుగులు మాత్రమే చేసిన వైభవ్ సూర్య వంశీ.. జేమ్స్ మింటూ వేసిన ఓవర్లో 18 పరుగులు సాధించాడు. ఇక అప్పటి నుంచి అతడు వెను తిరిగి చూసుకోలేదు. కేవలం 32 బంతుల్లోనే తన నాలుగవ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న వైభవ్.. ఆ తర్వాత ఇంగ్లాండ్ బౌలర్లను చితకబాదాడు. ఒకే ఓవర్ లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్ కొట్టాడు. చూస్తుండగానే తన వ్యక్తిగత స్కోరును 96 పరుగుల వద్దకు చేర్చుకున్నాడు. జస్ట్ 20 ఓవర్ ముగిసే వరకే సెంచరీ సాధించాడు సూర్యవంశీ. 12 బంతుల్లో నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో మైదానంలో సూర్యవంశం మాయాజాలం సృష్టించాడు. చూస్తుండగానే 150 పరుగులు చేశాడు. అంతే వేగంగా తన వ్యక్తిగత స్కోర్ 175 వద్దకు చేర్చుకున్నాడు. అనుకోకుండా అవుట్ కావడంతో అతడి ప్రస్థానం ముగిసింది.

## భక్తుల సేవే మహద్భాగ్యం



**తిరుమల:** శ్రీవారి భక్తులకు సేవ చేసుకునే మహాద్భాగ్యం కలగడం చాలా ఆనందంగా ఉందని టీటీడీ నూతన ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర తెలియజేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలో ఆయన శుక్రవారం ఉదయం టీటీడీ ఈవోగా బాధ్యతలు తీసుకున్నారు .తరువాత టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందుగా ఆయన క్షేత్ర సాంప్రదాయం పాటిస్తూ శ్రీ వరాహ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఈవోకు అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. బాధ్యతలు స్వీకరణ అనంతరం ఆయనకు పండితులు వేదాశీర్వచనం అందించగా, అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీటీడీ బోర్డు, భక్తుల సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో భక్తులకు చక్కని సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అటు తరువాత ఆయన తిరుమలలోని అన్నమయ్య భవన్ లో, తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో వివిధ విభాగాల అధికారులతో సమీక్షలు నిర్వహించారు.

## హీరో చంద్రహాస్ కు ఘోర
# అవమానం

**ముద్ర, సినిమా:**

ఇది సోషల్ మీడియా కాలం.. ఎంత ప్రచారం జరిగితే అంత లాభం. అందువల్లే చాలామంది విచిత్రమైన చర్యలకు పాల్పడి సోషల్ మీడియాలో రీచ్ కావాలని కోరుకుంటారు. దీనికి చిత్ర పరిశ్రమలో పనిచేసే నటులు.. ఇతర వ్యక్తులు మినహాయింపు కాదు. సోషల్ మీడియాలో రీచ్ కోరుకోవడం వేరు. మీడియా అటెన్షన్ సొంతం చేసుకోవడం వేరు. విభిన్నమైన పనులు చేసి మీడియాలో నానుతూ ఉండాలి. సోషల్ మీడియాలో నిత్యం చర్చలో ఉండాలి. అయితే కొంతమంది చెత్త పనులు చేసి సోషల్ మీడియాలో సెలబ్రిటీ అవుతున్నారు. మీడియాలో నిత్యం వార్తల్లో ఉంటున్నారు. ముందుగానే చెప్పుకున్నట్టు ఇప్పుడు సోషల్ మీడియా రోజులు కాబట్టి.. సంచలనానికి మాత్రమే ప్రాధాన్యం ఉంటోంది. బరాబర్ ప్రేమిస్తా అనే ఓ సినిమాలో హీరోగా నటిస్తున్నాడు బుల్లితెర నటుడు ప్రభాకర్ కుమారుడు చంద్రహాస్. ఇతడికి ఆల్రెడీ ఆటిట్యూడ్ స్టార్ట్ అనే పేరు ఉంది. మాట్లాడే విధానం తెలియదు. ఎలా ఉండాలో అర్థం కాదు. మీడియా ముందు మాట్లాడుతున్నప్పుడు కనీసం ఎలాంటి హావభావాలు ప్రదర్శించాలో కూడా ఇతడికి అర్థం కాదు. అటువంటి ఈ వ్యక్తి ఇటీవల తన సినిమాకు సంబంధించి ఏదో పాటను విడుదల చేశాడు. అందులో బండ బూతులు ఉన్నాయి. చెప్పడానికి వీల్లేని.. రాయడానికి వీల్లేని భాషలో ఉన్నాయి. ఆ పాటను అతడు పాడటం మాత్రమే కాదు.. ఇలాంటి పాట ఎందుకు రాశారు అని అడిగితే వితండవాదం చేస్తున్నాడు. అతడి పొగరు చూసి యాంకర్ కు విసుగు పుట్టింది. దీంతో అతనికి అనేక సందర్భాలలో హెచ్చరికలు కూడా జారీ చేశాడు. ఇప్పుడు దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో సంచలనంగా మారింది.

## హైకోర్టులో సీఎంకు
# ఎదురుదెబ్బ..

(మొదటి పేజీ తరువాయి)

తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా, అభ్యంతరకర రీతిలో ఉన్నాయని గండ్ర..పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీ సులు రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. తాజాగా ఈ కేసులను కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కారణాలతోనే తనపై కేసులు పెట్టారని ఆయన తరపు న్యాయవాదులు వాదించారు. అయినా న్యాయస్థానం ఆ వాదనతో ఏకీభవించలేదు. ప్రాథమిక ఆధారాలను పరిశీలించిన తర్వాత కేసు విచారణ దశలో ఉన్నందున ఇప్పుడు కొట్టివేయలేమని స్పష్టం చేస్తూ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది.

## 26 నుంచి తెలంగాణ
# సభా'సమరం'



తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 26వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రూపొందిస్తున్న 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ఈ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. బడ్జెట్‌పై చర్చ, ఆమోదం కోసం ఈ దఫా సమావేశాలను 10 నుంచి 15 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అసెంబ్లీ వేదికగా ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలకు సమాధానం ఇచ్చేందుకు, కీలక బిల్లుల ఆమోదం కోసం సుదీర్ఘంగా చర్చలు జరపనున్నారు.

బడ్జెట్ సన్నాహాలు వేగవంతం సమావేశాల నేపథ్యంలో ప్రభుత్వం కసరత్తును ముమ్మరం చేసింది: ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (CS) అన్ని శాఖల వారీగా బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్షలు పూర్తి చేశారు. త్వరలోనే శాఖాధిపతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్ సన్నాహక సమావేశం నిర్వహించి తుది మెరుగులు దిద్దనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల హడావిడి ఉన్నందున, అవి ముగిసిన వెంటనే మంత్రులందరితో కలిసి పూర్తిస్థాయి బడ్జెట్ సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ బడ్జెట్‌లో ఎన్నికల హామీల అమలు, మున్సిపల్ ఎన్నికల తర్వాత పట్టణ ప్రాంతాల అభివృద్ధికి కేటాయింపులపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



## అండర్-19 వన్డే
# ప్రపంచ కప్ మనదే

**యువ భారత్ సూపర్ 'సిక్సర్'**
**ఇంగ్లాండ్ ను గుంజి గుంజి కొట్టారు**
**టీమిండియా ఆరోసారి టైటిల్ కైవసం**

హరారే మైదానం వేదికగా ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో భారత్ పూర్తిస్థాయిలో ఏకచత్రాధిపత్యం కొనసాగించింది.. ఫలితంగా అండర్ 19 ఫార్మాట్లో టీమ్ ఇండియా ఆరో సారి వరల్డ్ కప్ సాధించింది.

ఈ మ్యాచ్లో టీమిండియా ఫస్ట్ బ్యాటింగ్ చేసింది. వైభవ్ సూర్య వంశీ(175) వీర విహారం చేశాడు. ఆయుష్ మాత్రే(53) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. అభిజ్ఞాన్ కుందు(40), కనిష్క్ చౌహాన్ (37), వేదాంత్ త్రివేది(32), విహాన్ మల్హోత్రా(30) సత్తా చూపించారు. ఫలితంగా నిర్ణీత 50 ఓవర్లలో యువభారత్ తొమ్మిది వికెట్ల నష్టానికి 411 పరుగులు చేసింది.

ఆ తర్వాత బ్యాటింగ్ మొదలుపెట్టిన ఇంగ్లాండ్ జట్టు ప్రారంభం నుంచి దూకుడుగా ఆడింది. ఓపెనర్ డాకిన్స్ (66) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. బెన్ మేస్(45) వేగంగా ఆడే క్రమంలో అవుట్ అయ్యాడు. థామస్ రా(31) కూడా ఇలానే పెవిలియన్ చేరుకున్నాడు. దీంతో ఇంగ్లాండ్ జట్టు 174 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఇది క్రమంలో భారత్ కేవలం రెండు పరుగుల వ్యవధిలోనే ఇద్దరు ఇంగ్లాండ్ బ్యాటర్లను అవుట్ చేసి షాక్ ఇచ్చింది. అప్పటికి ఇంగ్లాండ్ జట్టు స్కోర్ 177/7. ఈ దశలో ఇంగ్లాండ్ బ్యాటర్లు భారత బౌలర్ల మీద ఎదురు దాడికి దిగారు. ఫాల్కనర్ (115) సూపర్ సెంచరీ తో ఆకట్టుకోవడంతో ఒకానొక దశలో భారత బౌలర్లు ఇబ్బంది పడ్డారు. ఫాల్కనర్ కు మింటూ(28) సహకరించడంతో ఎనిమిదో వికెట్ కు 92 పరుగుల భాగస్వామ్యం నమోదయింది.

అప్పటికి ఇంగ్లాండ్ జట్టు స్కోర్ 269/8. ఈ దశలో భారత బౌలర్లు పకడ్బందీగా బౌలింగ్ చేశారు. తద్వారా ఇంగ్లాండ్ జట్టు భారీ భాగస్వామ్యాలు నమోదు చేయలేకపోయింది. 9వ వికెట్ కు 12 పరుగులు, పదో వికెట్ కు 30 పరుగులు జోడించింది. ఫలితంగా ఇంగ్లాండ్ ప్రస్థానం 311 పరుగుల వద్ద ముగిసింది. దీంతో టీమిండియా వంద పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయం ద్వారా ఆరవసారి అండర్ 19 వరల్డ్ కప్ ట్రోఫీని టీమిండియా తన ఖాతాలో వేసుకుంది.

# హనీమూన్ డెస్టినేషన్ ఇప్పుడు హెచ్ఐవీకి కేంద్రం!

**ఫిజీలో 'బ్లూటూత్' మరణమృదంగం**

**డ్రగ్ కిక్ కోసం రక్తం పంచుకుని హెచ్ఐవీ కొని తెచ్చుకుంటున్న యువత!**

**గంగా విస్తరిస్తున్న ప్రాణాంతక వైరస్.. వణికిపోతున్న పసిఫిక్ దేశం!**

**పర్యాటకులకు షాక్: సురక్షితం కాని హనీమూన్ స్పాట్?**

**మేల్కొనకపోతే మునిగిపోవడం ఖాయమంటున్న నిపుణులు!**

అందమైన బీచ్‌లు, విలాసవంతమైన రిసార్టులు.. పర్యాటకులకు స్వర్గధామంలా అనిపించే పసిఫిక్ దేశం ఫిజీ ఇప్పుడు ఒక ప్రమాదకరమైన మత్తు కోరల్లో చిక్కుకుంది. ప్రపంచవ్యాప్తంగా పాపులర్ హనీమూన్ స్పాట్‌గా పేరున్న ఈ దేశం, ప్రస్తుతం అత్యంత వేగంగా హెచ్ఐవీ (HIV) వ్యాప్తి చెందుతున్న ప్రాంతంగా మారుతోంది. దీనికి ప్రధాన కారణం అక్కడ యువతను పట్టిపీడిస్తున్న వింతైన, భయంకరమైన 'బ్లూటూత్ ట్రెండ్'.

### ఏమిటీ బ్లూటూత్ ట్రెండ్?

సాధారణంగా డేటా బదిలీకి మనం బ్లూటూత్‌ని ఉపయోగిస్తాం. కానీ ఫిజీలో డ్రగ్స్‌కు బానిసైన వారు దీనిని మరోలా వాడుతున్నారు.డ్రగ్స్ కొనుగోలు చేయడానికి డబ్బులు లేని వ్యక్తులు, ఇప్పటికే క్రిస్టల్ మెథ్ వంటి మాదకద్రవ్యాలను తీసుకున్న వ్యక్తి రక్తాన్ని సిరంజీల ద్వారా సేకరిస్తారు. ఆ రక్తాన్ని తమ శరీరంలోకి ఎక్కించుకుంటారు. దీన్నే అక్కడ 'బ్లూటూత్ ట్రెండ్' అని పిలుస్తున్నారు. ఇలా ఒకరి రక్తాన్ని మరొకరు అసురక్షిత పద్ధతుల్లో ఎక్కించుకోవడం వల్ల హెచ్ఐవీ వైరస్ ఒకరి నుంచి ఒకరికి వేగంగా వ్యాపిస్తోంది.

### ఆందోళనకరంగా గణాంకాలు

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO), ఫిజీ ఆరోగ్య శాఖ వెల్లడించిన గణాంకాలు భయాందోళన కలిగిస్తున్నాయి. 2024లో: 1,583 హెచ్ఐవీ కేసులు నమోదయ్యాయి. 2025 తొలి ఆరు నెలల్లోనే ఏకంగా 1,226 కేసులు వెలుగుచూశాయి. గత ఏడాదితో పోలిస్తే కేసుల సంఖ్య దాదాపు రెట్టింపు అవ్వడం అక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

### నిపుణుల హెచ్చరిక

డ్రగ్స్ ప్రభావంతో వ్యక్తులు తమ ఆలోచనలపై నియంత్రణ కోల్పోయి దుందుడుకుగా ప్రవర్తిస్తారని, ఇది కేవలం ఆరోగ్య సమస్య మాత్రమే కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. "ఫిజీలో హెచ్ఐవీ వ్యాప్తి అనేది కేవలం వైద్యపరమైన సవాలు మాత్రమే కాదు, ఇది ఆ దేశ సామాజిక పురోగతికే పెద్ద ముప్పు." యూఎన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రతినిధులు తెలిపారు.

### పర్యాటకంపై ప్రభావం?

గతేడాది సుమారు 9.86 లక్షల మంది పర్యాటకులు ఫిజీని సందర్శించారు. అయితే ఇప్పుడు పెరుగుతున్న డ్రగ్స్ సంస్కృతి, హెచ్ఐవీ కేసులు ఆ దేశ పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. వైరస్ కట్టడికి వైద్య సదుపాయాలను మెరుగుపర్చాలని, డ్రగ్స్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ సంస్థలు సూచిస్తున్నాయి.



సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
07.02.2026 శనివారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**టాప్ 10 బిలియనీర్లు.. వారు తినే ఆహారం**

బెర్నార్డ్ ఆర్నాల్ట్ వంటకాలను ఇష్టపడతాడు, ముఖ్యంగా హెల్తీ & లైట్ మీల్స్. అధిక ఫ్యాట్ ఫుడ్‌కు దూరంగా ఉంటాడు.






## ఉద్యమ ద్రోహులతో పొత్తా..?

- తెలంగాణ అస్తిత్వాన్ని, ఉద్యమ స్ఫూర్తిని కించపరిచే జనసేనతో బీజేపీ దోస్తీ
- గౌరవెల్లి ప్రాజెక్టు, ఇండస్ట్రియల్ పార్క్‌తో హుస్నాబాద్ అభివృద్ధి
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

**ముద్ర, హుస్నాబాద్ :**

గత రెండేళ్లుగా బడ్జెట్‌లో రాష్ట్రానికి ఒక్క రూపాయి నిధులు ఇవ్వని కేంద్ర ప్రభుత్వం... తెలంగాణలో ఉద్యమ ద్రోహులకు కొమ్ముకాస్తోందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. తెలంగాణ అస్తిత్వాన్ని, ఉద్యమ స్ఫూర్తిని కించపరిచే శక్తులతో బీజేపీ జతకట్టడం మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమీ భయానికి అద్దం పడుతోందని విమర్శించారు. మేధావులు, ఉద్యమకారులు ఈ కుట్రను గమనించాలని కోరారు. శుక్రవారం హుస్నాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. "తెలంగాణ ఏర్పాటును వేర్పాటువాదంగా అభివర్ణించి, కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోవడానికి తెలంగాణ దిష్టి తగిలిందన్న వ్యక్తితో బీజేపీ పొత్తు పెట్టుకోవడం పై బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మీరు ఇప్పుడు కొండగట్టుకు వచ్చి ఎన్ని పూజలు చేసినా, అభివృద్ధి మాటలు చెప్పినా.. తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎప్పటికీ ఉద్యమ వ్యతిరేకి గానే చూస్తుందని స్పష్టం చేశారు. ఫెడరల్ వ్యవస్థలో ఎవరైనా ఎక్కడికైనా వెళ్లవచ్చు కానీ, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేసిన వారిని ఇక్కడి ప్రజలు ఆమోదించరని హితవు పలికారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా వెళ్లాలంటే పాలకవర్గంలో అధికార పార్టీ ఉండాలని పేర్కొన్నారు. పట్టణంలోని 20 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, అభివృద్ధికి బలాన్ని ఇవ్వాలని ఓటర్లను కోరారు. పట్టణం పెరిగితేనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, హుస్నాబాద్‌ను పెద్ద నగరంగా మార్చే కార్యాచరణతో ముందుకు పోతున్నామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్న మంత్రి.. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు ద్వారా విద్యా, వైద్య, పారిశ్రామిక రంగాల్లో ప్రత్యేక అభివృద్ధి చూపిస్తామని హామీ ఇచ్చారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రైతు రుణమాఫీ వంటి ప్రజా పాలన పథకాలు చూసి హస్తం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# జీవో '252' రిలీజ్

- 9నుంచి అక్రిడిటేషన్ కార్డులకు దరఖాస్తులు
- మహిళా జర్నలిస్టులకు ప్రాధాన్యత
- కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**




రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల కోసం 'తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్2025'ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది. ఈ మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ శుక్రవారం జీవో నెం.252ను జారీ చేసింది, కొత్త నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో భాగంగా అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ అండ్ డిజిటల్ మీడియా ప్రతినిధులు ఈనెల 9 నుంచి సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం.. జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి రెండు సంవత్సరాలు ఉండనుంది. అక్రిడిటేషన్లకు అర్హత కోసం దిన పత్రికలు కనీసం 2 వేల ప్రతుల సర్క్యులేషన్ కలిగి ఉండాలనే నిబంధన పెట్టారు. వార, పక్ష పత్రికలు కనీసం 18 నెలల పాటు నిరంతరంగా ప్రచురితమై ఉండాలనే నిబంధన పెట్టారు. డెస్క్ జర్నలిస్టుల విషయంలో మీడియా సంస్థలు కనీసం 33 శాతం మహిళలకు కేటాయించడం తప్పనిసరి చేశారు. అక్రిడిటేషన్ కోటాలో కూడా మహిళా జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. కనీసం ఏడాది కాలంగా నడుస్తున్న వెబ్‌సైట్లు, గత ఆరు నెలల్లో సగటున నెలకు 5 లక్షల యూనిక్ విజిటర్లను కలిగి ఉన్న పక్షంలో అక్రిడిటేషన్‌కు అర్హులు. కార్డు జారీ తర్వాత అక్రిడిటేషన్ కార్డు పోతే డూప్లికేట్ లేదా రీప్లేస్‌మెంట్ కార్డుల కోసం రూ.250 రుసుము చెల్లించాల్సి ఉంటుందని నిబంధనలు చెబుతున్నాయి. ఇక రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీకి మీడియా అకాడమీ ఛైర్మన్ అధ్యక్షత వహించనుండగా, ఐ అండ్ పీఆర్ కమిషనర్ కోఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ కమిటీకి ఛైర్మన్‌గా ఉంటారు. ఈ కమిటీలలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులకు కూడా స్థానం కల్పించారు. కొత్త నిబంధనల ప్రకారం.. అక్రిడిటేషన్ పొందిన ప్రతినిధులు కార్డులను కేవలం వృత్తిపరమైన అవసరాలకు మాత్రమే ఉపయోగించాలి. తమ విజిటింగ్ కార్డులు లేదా లెటర్ హెడ్‌లపై 'ప్రభుత్వ గుర్తింపు పొందిన'అని ముద్రించుకోకూడదని కొత్త అక్రిడిటేషన్ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి.

# సిగాచీ బాధితుల సంగతేంటి..

- రూ.కోటి పరిహారం ఇస్తే రాజకీయాల నుంచి తప్పకుంటా..
- పరిహారం ఇవ్వడంతో కాంగ్రెస్ వైఫల్యం
- పథకాలు అమలుపై ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డి బూతులతో సమాధానం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలను బేరీజు వేసుకోండి
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి హరీశ్ రావు

**ముద్ర, సంగారెడ్డి :**

గతేడాది జూన్ 30న సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో ఉన్న సిగాచి ఇండస్ట్రీస్ కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి రూ.కోటి పరిహారం ఇస్తే.. తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన సవాల్ విసిరారు. ప్రమాదం జరిగిన సమయంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ప్రకటిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. కేవలం సిగాచీ కంపెనీ మాత్రమే మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇచ్చిందని తెలిపారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మహిళలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సిగాచి కంపెనీలో ఏకంగా 54 మంది ప్రాణాలు కోల్పోతే కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఇస్తామన్న పథకాలు అమలు చేయాలని ప్రశ్నిస్తే వారికి సీఎం రేవంత్ రెడ్డి బూతులతో సమాధానం చెబుతున్నారని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో అన్నీ బంద్ అయ్యాయని ఎద్దేవా చేశారు. హామీల పేరుతో ప్రజలకు ద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలో పదేండ్ల కేసీఆర్ పాలనతో పాటు ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలన చూస్తున్నారని చెప్పారు. ఈ మధ్య కొంతమంది పంచాయతీ సెక్రటరీలు, ఉద్యోగులు తన వద్దకు వచ్చి వాళ్ల బాధలు చెప్పుకున్నారన్నారు. మీకు ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్, పర్మినెంట్ చేసింది కేసీఆర్, జీతాలు పెంచింది కేసీఆర్. కానీ ఆయన్ను ఓడగొట్టి కాంగ్రెస్ ను గెలిపించింది మీరే కదా అని తన వద్దకు వచ్చిన వారితో అన్నానని హరీష్ రావు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయామని ఇప్పుడు వాళ్ళు బాధ పడుతున్నారన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండేదని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారన్నారు. రెండేళ్ల తర్వాత కేసీఆరే మళ్లీ సీఎం అవుతారని జోస్యం చెప్పారు. రేవంత్ రెడ్డివి వట్టి మాటలేనని, చేతల్లో చూపించే తత్వం ఆయనది కాదన్నారు. రూ.200 ఉన్న పెన్షన్ రూ.2 వేలు చేసింది కేసీఆర్ అన్న హరీశ్ రావు... రేవంత్ రెడ్డి రూ.4 వేలు ఇస్తానని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. ఈ 24 నెలల్లో ఒక్కో అవ్వతాతలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.52 వేలు బాకీ పడిందన్నారు. అత్తా కోడలు ఇద్దరికీ రూ.2500 ఇస్తానని చెప్పి ఇద్దరికీ మొండిచేయి చూపించాడని విమర్శించారు. కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని ఆశపెట్టి..రూ. లక్ష చెక్కును కూడా నెలల తరబడి ఆపుతున్నారన్నారు. కేసీఆర్ రాకముందు ఇస్నాపూర్‌లో పవర్ హాలిడేస్ ఉండేవని, కేసీఆర్ వచ్చాక 24 గంటల కరెంట్ ఇవ్వడంతో.. ఇక్కడ పరిశ్రమల్లో ఓటీలు దొరికి సంపాదించుకున్నారని చెప్పారు.ఇప్పుడు మళ్ళీ కరెంట్ కోతలు మొదలయ్యాయని, ఫ్రీ బస్సు అని చెప్పి ఆటో వాళ్ల పొట్ట కొట్టారని, మగోళ్లకు టికెట్ డబుల్ చేసి బాదపెడున్నారని మండిపడ్డారు. ఇస్నాపూర్ లో మీకు అందుబాటులో ఉండే వాళ్లకు, మీ భవిష్యత్తును బాగా చూసుకునే వాళ్లకు ఓటెయ్యాలని హరీష్ రావు పిలుపునిచ్చారు.



# స్పీకర్ కు సుప్రీం అల్టిమేటం

- మూడు వారాలు దాటితే ధిక్కరణ చర్యలు
- పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ మరోసారి వాయిదా
- స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను వివరించిన ప్రభుత్వ న్యాయవాది
- ఆధారాలు సమర్పించిన బీఆర్ఎస్ తరపు లాయర్

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**

రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతున్న ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ మరో మూడు వారాలకు వాయిదాపడింది. ఈ వ్యవహారంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని గత విచారణలోనే సుప్రీంకోర్టు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేసింది. తాజాగా శుక్రవారం మరోసారి ఈ కేసుపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేల పార్టీ మార్పుకు సంబంధించి స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను.. తెలంగాణ ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న అభిషేక్ మను సింఘ్వీ.. జస్టిస్ అగస్టీన్ జార్జ్, జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని సుప్రీం ద్విసభ్య ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హతపై దాఖలైన పిటిషన్లను స్పీకర్ ప్రసాద్ కుమార్.. ఇప్పటికే విచారణ చేస్తున్నట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటివరకు పార్టీ మారినట్లు పేర్కొన్న పది మంది ఎమ్మెల్యేల్లో ఎనిమిది మందికి సంబంధించి స్పీకర్ క్లీన్‌చీట్ ఇచ్చినట్లు వెల్లడించారు. అయితే ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వానికి మరింత సమయం పడుతుందని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు వచ్చే నెల మధ్య నాటికి సమయం ఇవ్వాలని సింఘ్వీ సుప్రీంకోర్టు ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు మరోసారి గడువు ఇవ్వాలని కోరిన సింఘ్వీ వాదనపై బీఆర్ఎస్ పార్టీ తరపు న్యాయవాది మోహిత్‌రావు అభ్యంతరం తెలిపారు. కడియం, దానం ఎమ్మెల్యేల విషయంలో వారు పార్టీ మారినట్లు స్పష్టంగా ఆధారాలు ఉన్నాయని కోర్టుకు విన్నవించారు. ఆ ఇద్దరు ఎమ్మెల్యేలను స్పీకర్ విచారణ జరపడానికి ఇంకా ఏమీ లేదని పేర్కొన్నారు. ఆ ఇద్దరిలో ఒక ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచి.. కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసినట్లు తెలిపారు. మొదట నాలుగు వారాల్లో విచారణ పూర్తి చేస్తామని చెప్పి.. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల పేరుతో మరోసారి సాకులు వెతుకుతున్నారని కోర్టుకు తెలిపారు. అదే సమయంలో మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కుమార్తె కాంగ్రెస్ పార్టీ ఎంపీగా పోటీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేశారని తెలిపారు. కానీ ఇప్పుడు మాత్రం ఆ ఎమ్మెల్యేలు అందరూ తాము ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని.. కాంగ్రెస్ పార్టీలో చేరలేదని చెబుతున్నారని కోర్టుకు నివేదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం ద్విసభ్య ధర్మాసనం.. ఈ కేసు తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. ఆ గడువులోగా స్పీకర్ తన నిర్ణయాన్ని వెల్లడించకపోతే.. దాన్ని కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి వస్తుందని పేర్కొంది.. గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ పాటిస్తారని ఆశిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. మూడు వారాల తర్వాత మళ్లీ విచారణ చేపడతామని పేర్కొంది. స్పీకర్ పాటించని పక్షంలో అప్పుడే ధిక్కరణ చర్యలపై ఆలోచిస్తామని వెల్లడించింది. కాగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పది మంది ఎమ్మెల్యేల్లో కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్ పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్) మినహా అందరికీ క్లీన్ చీట్ ఇచ్చారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 18,19 తేదీల్లో కడియం, దానంలను మళ్లీ విచారిస్తామని తెలిపారు.





# బిజెపిని గెలిపిస్తే నిధులు తెస్తా

- బీఆర్ఎస్ పాలనలో దోపిడీలు, కబ్జాలు..
- పొరపాటున ఆ పార్టీలను గెలిపిస్తే అభివృద్ధి జరగదు
- బీజేపీకి మేయర్ పీఠం అప్పగిస్తే నిధుల బాధ్యత నాది
- కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్

**ముద్ర, కరీంనగర్ :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పులెత్తుకుపోయే దొంగ.., ఆయనను ఎవరూ నమ్మడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. 'ఇది నామాట కాదు. రేవంత్ రెడ్డే చెప్పారు. 'నాకు బజార్ల అప్పు పుట్టడం లేదు. నన్ను ఎవరూ నమ్మడం లేదు. ఢిల్లీకి పోతే చెప్పులు ఎత్తుకుపోయే దొంగలా చూస్తున్నారు' అని ఆయనే చెప్పారు. మరి అట్లాంటి చెప్పుల దొంగకు మున్సిపల్ ఎన్నికల్లో ఎందుకు ఓట్లేయాలి? బజార్ల అప్పు కూడా పుట్టని వ్యక్తిని నమ్ముకుని ఏం లాభం? నిధులు ఎక్కడి నుండి తీసుకొచ్చి అభివృద్ధి చేస్తారు? అని ప్రశ్నించారు. ఓట్ల కోసం వచ్చు కాంగ్రెస్ నేతలను 6 గ్యారంటీలపై నిలదీయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దుర్శేడ్, గోపాల్ పూర్, సప్తగిరి కాలనీ ఉస్మానీ అసోసియేట్స్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 4, 5, 44, 45, 13వ డివిజన్ల బీజేపీ అభ్యర్థులు భూపతి రవీందర్, చిందెం హారిక, బండి తార, గడప విజయలక్ష్మీ, రెడ్డవేణ లావణ్యలను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. బీఆర్ఎస్ వాళ్లు 10 ఏళ్లలో చేసిందేమీ లేదని, కబ్జాలు, దోపిడీలు చేసి జైలుకు పోయారని ఆరోపించారు. తామే కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చామని మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతుంటే ఏం చెప్పాలో అర్థం కావడంలేదని అన్నారు. మోదీకి కమలాకర్, వినోద్ కుమార్ ముఖం తెలుసా? అని ప్రశ్నించారు. కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే. కరీంనగర్ కు రూ.1500 కోట్ల నిధులు మోదీ ఇచ్చారని గుర్తు చేశారు. పొరపాటున కాంగ్రెస్ కు ఓట్లేసి గెలిపిస్తే ఇంటి పన్నులు, నల్లా ఛార్జీలు, కరెంట్ ఛార్జీల పెంపు ఖాయమని అన్నారు. అదే బీజేపీకి ఓట్లేస్తే మున్సిపాలిటీల్లో ఏ ఒక్క పన్ను పెంచకుండా కేంద్రం నుండే నిధులు తీసుకొచ్చి కరీంనగర్ కు మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.



# ఎన్నికల్లో పోటీ చేస్తే .. ఆస్తులు అమ్ముకోవాల్సిందే

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- డబ్బుల మయంగా మున్సిపల్ ఎన్నికలు

**ముద్ర, మేడ్చల్ :**



ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలంటే అభ్యర్థులు తమ ఆస్తులు అమ్ముకోవడమో... కుదవ పెట్టుకోవడమో చేయాల్సిన దుస్థితి నెలకొందని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికలు పూర్తిగా డబ్బుల మయంగా మారాయన్నారు. ఓటుకు డబ్బులు ఇచ్చి ఎన్నికల్లో కొట్లాడేవాడు.. మళ్లీ డబ్బుల కోసం ఆరాటపడుతాడని చెప్పారు. మా పదవులు మీ ఓట్లకు పుట్టాయి తప్ప,మార్కెట్‌లో కొనుక్కుంటే దొరికేవి కావని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మజీద్ పూరలోని 10,11వ వార్డుల అభ్యర్థులు తుంకి జ్యోతి భాస్కర్, గోవర్ధన్ రెడ్డిలకు మద్దతుగా ఈటల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందు దొందేనన్నారు. గ్రామాలు, పట్టణాల్లో పెరిగే చెట్టు, కట్టిన స్మశాన వాటిక, తడి చెత్త పొడి చెత్త షెడ్డు, చౌరస్తాలా వెలిగే బల్బులు, చివరికి మున్సిపాలిటీ కార్మికులకు జీతాలకు కూడా డబ్బులు కేంద్రం నుంచే వస్తాయని చెప్పారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపాలిటీలకు అత్యధిక నిధులను ఇప్పించి, సమగ్రాభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని ఈటల రాజేందర్ హామి ఇచ్చారు. పెన్షన్ల కోసంరూ.12వేల కోట్లు ఇస్తున్న రాష్ట్ర సర్కార్... మద్యం ద్వారా రూ.50 వేల కోట్లు సంపాదిస్తుందని ఆరోపించారు. చిరు వ్యాపారులు, చిన్న కంపెనీ ఉద్యోగులు, సంపాదించిన సంపాదనలో సగం డబ్బులు తాగుడుకే పోతున్నాయని ఈటల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు దుద్ది శ్రీనివాస్, సామరంగా రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శేఖర్ యాదవ్, రాధిక, ఎలక్షన్ ఇంచార్జి హనుమాన్, షామీర్పేట్ మండలం ప్రెసిడెంట్ కృష్ణ ముదిరాజ్, నాగారం మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ చంద్రారెడ్డి, శామీర్పేట సర్పంచ్ సుదర్శన్, మహిపాల్ రెడ్డి, అన్నారం కార్పొరేటర్ ప్రేమేశ్వర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శనివారం 07.02.2026
www.mudranews.in
@mudranews
mudratv



మీ 'ముద్ర' వేయండి

నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిన నేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, సంపాదకీయాలు ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..

మీ రచనలు పంపాల్సిన వాట్సాప్ నం.: +91 98496 23744
అలాగే ఈ-మెయిల్ కూడా చేయొచ్చు: mudradaily@gmail.com

న_కలం

# మోదీ నెక్ట్స్ టార్గెట్ 'గల్ఫ్'



ప్రపంచ వాణిజ్య యుద్ధాలు, ట్రంప్ టారిఫ్ వార్‌తో ప్రపంచ వ్యాప్తంగా సప్లయ్ చైన్ దెబ్బతింటోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కారణంగా చాలా దేశాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. భారత్‌పై ట్రంప్ 2.0 విధించిన టారిఫ్‌లతో ఫార్మా, టెక్స్‌టైల్, జెమ్స్ తదితర రంగాలు ఒడిదుడుకులకు లోనయ్యాయి. చాలా మంది ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ తరుణంలో మోదీ తన చాణక్యంతో వ్యాపార విస్తరణపై దృష్టి పెట్టారు. అమెరికాను మించిన ఒప్పందాలు చేసుకుంటూ టారిఫ్‌ల ప్రభావం భారత్‌పై పడకుండా చేశారు. ఆస్ట్రేలియా, యూకే, యూఏఈ, యురోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నారు. దీంతో షాక్ అయిన ట్రంప్ ఇప్పుడు దిగి వచ్చారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి సై అంటున్నారు. అదీ మనం చెప్పినట్లుగా, మన కండీషన్స్ అంగీకరిస్తూనే.

**గల్ఫ్ దేశాలపై ఫోకస్..**

ప్రపంచ వాణిజ్య యుద్ధాల మధ్య భారత్, యూరోపియన్ యూనియన్, అమెరికాతో ఒప్పందాల తర్వాత గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ)లోని ఆరు దేశాలతో ఫ్రీ ట్రేడ్ ఒప్పంద చర్చలు ప్రారంభించింది. యూఏఈ, ఒమాన్‌తో ఇప్పటికే అమలులో ఉన్న ఒప్పందాలు ఆధారంగా, సౌదీ అరేబియా, ఖతర్, కువైత్, బహ్రెయిన్‌తో సంబంధాలు బలోపేతమవుతాయి. ఈ చొరవ భారత విదేశీ వ్యాపార వ్యూహానికి కొత్త ఊపిరి పోస్తుంది.

**ఎగుమతులు, పెట్టుబడుల ఊపు..**

ఒప్పందం విజయవంతమైతే, ఆహార ఉత్పత్తులు, ఫార్మా, టెక్నాలజీ ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. గల్ఫ్ దేశాల నుంచి ఇన్వెస్ట్‌మెంట్‌లు మాన్యుఫాక్చరింగ్, ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల్లో ప్రవేశిస్తాయి. ఇది ఉద్యోగాలు, జీడీపీ వృద్ధికి దోహదపడుతుంది. ఇప్పటికే యూఏఈతో విస్తరణ జరిగిన మోడల్, మిగతా దేశాలకు మార్గదర్శకంగా పనిచేస్తుంది.

**వ్యూహాత్మక ప్రాముఖ్యత..**

గల్ఫ్ దేశాలు ప్రపంచ ఇంధన వనరుల 40% నియంత్రిస్తున్నాయి. ఈ ఒప్పందం భారత ఇంధన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. వాణిజ్య రక్షణను పెంచుతుంది. గల్ఫ్ దేశాలు ఆయిల్ ఆధారిత ఆర్థిక వ్యవస్థల నుంచి డైవర్సిఫై అవుతున్న సమయంలో, భారత మార్కెట్ వారికి ఆకర్షణీయంగా మారుతోంది. ఇది ద్వైపాక్షిక వ్యాపారాన్ని రెట్టింపు చేసే అవకాశం ఉంది.

టారిఫ్ ఆంక్షలు, నిబంధనల సమన్వయం సవాళ్లుగా ఉన్నాయి. అయితే, వ్యూహాత్మక బలం, మ్యూచువల్ లాభాలు చర్చలను వేగవంతం చేస్తాయి. విజయం సాధిస్తే, భారత వాణిజ్యం మెరుగుపడుతుంది. గ్లోబల్ అనిశ్చితుల మధ్య భారత ఆర్థిక స్థిరత్వాన్ని బలపరుస్తుంది.

# ప్రేక్షక పాత్రలో బిజెపి..!



ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వంలో బిజెపి ఒక భాగస్వామి. కానీ తమ ప్రభుత్వంతో వైసీపీ చెడుగుడు ఆడుకుంటే ఎదుర్కోవడంలో పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం తిరుమల ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున దుమారం రేగింది. ఇంత పెద్ద గొడవ జరిగి కూటమి ప్రభుత్వాన్ని జగన్మోహన్ రెడ్డి టార్గెట్ చేసుకుంటే బిజెపి మొక్కుబడిగా స్పందిస్తోంది. అయితే అది తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రత గురించి అన్న విషయాన్ని గుర్తించుకోవాలి బిజెపి. హిందూ ధర్మ పరిరక్షణ విషయంలో బిజెపి కఠినంగా ఉంది. కానీ తిరుమల తిరుపతి దేవస్థానం ఇష్యూలో వైసిపి ఇంతలా గలాటా చేస్తుంటే బిజెపి ఎందుకు ప్రేక్షక పాత్ర పోషిస్తోంది? అనేది అందరి సందేహం. కోట్లాదిమంది హిందువులు ఆరాధించే తిరుమల స్వామి వారి పట్ల వైసీపీ ఎన్నో అపచారాలు చేసింది. ఆ ప్రభుత్వ హయాంలో తప్పిదాలు జరిగాయి. అదే సమయంలో కేంద్రంలో బిజెపి ఉంది.

ఇప్పుడు కేంద్రంలో అధికారంలో కొనసాగడంతో పాటు ఏపీలో కూటమి భాగస్వామిగా ఉంది. అయినా సరే పట్టకుండా వ్యవహరిస్తుండడం చూస్తుంటే ఏదో ఒక అనుమానం కలుగుతోంది.వైసిపి హయాంలో నెయ్యిలో కల్తీ జరిగిందని నిర్ధారణ అయింది. కూటమి ఆరోపిస్తున్నట్లు జంతు కొవ్వు కలిసిందని తేలకపోయినా కల్తీ జరిగిందన్న విషయం ప్రత్యేక దర్యాప్తు బృందం తేల్చింది. ఇటువంటి సమయంలో వైసీపీ ప్రజల ముందు తలదించుకొని దోషిగా నిలబడాలి. ఆ పని చేయకపోగా తిరిగి ఎదురు దాడి చేస్తోంది. తమకూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎదురు దాడి చేస్తున్నా ఏపీ బీజేపీ నేతలు పెద్దగా స్పందించకపోవడం అనేది నిజంగా లోటు. జగన్మోహన్ రెడ్డి అన్యమతస్తుడని ఇదే బిజెపి చాలా సందర్భాల్లో ఆరోపణలు చేసింది. అటువంటి నేత పార్టీ ఇప్పుడు తిరుమల లో ఆటలాడుతుంటే ఆ పేరుతో రాజకీయ సంక్షోభం సృష్టిస్తుంటే బిజెపి ప్రేక్షక పాత్ర చాలా బాధాకరం.అయితే ఏపీ విషయంలో బిజెపి ఏదో ఒక వ్యూహంతో ఉన్నట్లు అర్థమవుతోంది.

రాష్ట్రంలో మత రాజకీయాలు ముదిరితేనే బిజెపికి పట్టు లభిస్తుందనే ఆలోచనతోనా? ఆ వ్యూహంలో భాగంగానే జగన్మోహన్ రెడ్డిని పావుగా వాడుకుంటుందా? అందుకే జగన్ పట్ల మెతక వైఖరి ప్రదర్శిస్తోందా? అనేది తెలియాల్సి ఉంది. అయితే బిజెపి హై కమాండ్ సూచనతోనే రాష్ట్ర బిజెపి నేతలు వైసిపి విషయంలో ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు అన్నది అనుమానం. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి విషయంలో బిజెపి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తోంది. కానీ అమరావతి, తిరుమల, పారిశ్రామిక పెట్టుబడులు, మెడికల్ కాలేజీల అంశాలపై అడ్డుపడుతుంటే.. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని గందరగోళంలో నడుతుంటే బిజెపి పట్టించుకోకపోవడం ఏపీ ప్రజల వద్ద ఆ పార్టీకి మైనస్ గా మారే అవకాశం ఉంది. వ్యూహం ఉండవచ్చు .

**- కనపర్తి రవి**

సామాజిక భద్రత

# శ్రమజీవి భవితకు అసలైన భరోసా ఏది?

**(వయసు పైబడిన వేళ ఆదాయ ధీమా ఏది? పింఛను వ్యవస్థలో మార్పులు అనివార్యం)**



భారతదేశం ప్రస్తుతం ఒక కీలకమైన ఆర్థిక పరివర్తన దశలో ఉంది. దేశ ప్రగతికి వెన్నెముకగా నిలిచే శ్రమశక్తి ప్రయోజనాలను కాపాడే కార్మిక చట్టాల్లో సమూల మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కొత్త నిబంధనల అమలు దిశగా అడుగులు పడుతున్న తరుణంలో, మారుతున్న ఈ సామాజిక భద్రతా నమూనా అసలు కార్మికుల వాస్తవ అవసరాలను తీర్చగలదా? అనే ప్రశ్న ఇప్పుడు ఆర్థికవేత్తలను ఆలోచింపజేస్తోంది. కార్మికుల భవిష్యత్తును నిర్ణయించే ఈ వ్యవస్థలపై లోతైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

**భవిష్య నిధి ముందస్తు వినియోగం..పొదుపా? లేక అనివార్యతా?**

సామాజిక భద్రతలో వస్తున్న మార్పులకు ఒక ప్రధాన నిదర్శనం ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ తీసుకున్న నిర్ణయాలు. జూన్ 2025లో, ముందస్తు క్లెయిమ్ ల కోసం స్వయంచాలక పరిష్కార పరిమితిని ఒక లక్ష రూపాయల నుండి ఐదు లక్షల రూపాయలకు పెంచారు. ఈ మార్పు ఫలితంగా కేవలం పది వారాల వ్యవధిలోనే దాదాపు 70 శాతం దరఖాస్తులు ఎటువంటి మానవ జోక్యం లేకుండా స్వయంచాలకంగా పరిష్కరించబడ్డాయి. పరిపాలనా పరంగా ఇది ఒక విజయంగా కనిపించినప్పటికీ, దీని వెనుక ఉన్న సామాజిక అంశం ఆందోళన కలిగిస్తోంది.

సాధారణంగా భవిష్య నిధి అనేది పదవీ విరమణ తర్వాత ఉపయోగపడే దీర్ఘకాలిక పొదుపు సాధనం. కానీ, క్షేత్రస్థాయిలో కార్మికులు దీనిని తమ ప్రస్తుత ఆదాయ లోటును భర్తీ చేయడానికి, అనివార్యమైన ఖర్చులను తట్టుకోవడానికి వాడుకుంటున్నారు. చాలా మంది దీనిని ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం అని విమర్శించినప్పటికీ, అసలు వాస్తవం వేరే ఉంది. అల్ప ఆదాయం మరియు అనిశ్చిత ఉపాధి పరిస్థితుల్లో ఉన్న కార్మికులకు తక్షణ నగదు లభ్యత అనేది ఒక కోరిక కాదు, అది ఒక అనివార్యమైన అవసరం. వేతనాలు తక్కువగా ఉన్నప్పుడు మరియు భవిష్యత్తుపై స్పష్టత లేనప్పుడు, ప్రతి పైసా విలువ ప్రస్తుత నిర్ణయాలను శాసిస్తుంది.

**రాజ్యాంగబద్ధమైన పింఛను.. ప్రస్తుత వైరుధ్యాలు**

భారత రాజ్యాంగంలోని నిబంధన 366(17) పింఛను గురించి చాలా లోతైన నిర్వచనాన్ని ఇచ్చింది. దీని ప్రకారం పింఛను అంటే కేవలం పదవీ విరమణ తర్వాత వచ్చే నెలవారీ చెల్లింపులు మాత్రమే కాదు; ఇందులో సేవా పారితోషికం మరియు విరాళాల ఆధారిత పొదుపుల నుండి వచ్చే రాబడి కూడా కలిసి ఉంటుంది. సంపాదించే శక్తి తగ్గినప్పుడు లేదా పని చేయలేని స్థితికి చేరుకున్నప్పుడు లభించే ఒక నిరంతర ఆదాయ మద్దతే పింఛను. ప్రస్తుత వ్యవస్థ ఈ ఆలోచనను కార్మికుల పని చేసే కాలంలోనే ఒక హక్కుగా మారుస్తుంది.

అయితే, ప్రస్తుత పింఛను పథకం ఈ లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో చేరుకోలేకపోతోంది. ఇందులో ఉన్న పదేళ్ల కనీస సేవా నిబంధన మరియు అంతకంటే తక్కువ కాలం పని చేసిన వారికి నిధులు వెనక్కి ఇచ్చే పద్ధతులు విరుద్ధమైన ఫలితాలను ఇస్తున్నాయి. దీనివల్ల పింఛను నిధి పెరగాల్సింది పోయి, క్రమంగా తగ్గిపోతోంది. దీనిని 'కోబ్రా ఎఫెక్ట్' అని పిలుస్తారు——అంటే ఒక వ్యవస్థను మెరుగుపరచడానికి తెచ్చిన ప్రోత్సాహకాలు, చివరికి ఆ వ్యవస్థ లక్ష్యాన్నే దెబ్బతీయడం.

**వేతన పరిమితులు.. మినహాయింపులు**

సామాజిక భద్రతా పథకాలకు ఉన్న మరో పెద్ద అడ్డంకి వేతన పరిమితులు. చారిత్రాత్మకంగా ఇవి పథకంలో చేరే వారిని పరిమితం చేయడానికి లేదా మినహాయించడానికి ఉపయోగపడ్డాయి. నెలకు పదిహేను వేల రూపాయల కంటే ఎక్కువ వేతనం ఉన్నవారు పింఛను పథకంలో చేరకుండా ఆంక్షలు ఉండటమే దీనికి నిదర్శనం. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం, వేతన పరిమితులు అనేవి కేవలం విరాళం ఎంత ఇవ్వాలి అనే దానిపై పరిమితి విధిస్తాయి తప్ప, పథకంలో అందరికీ అవకాశం ఇవ్వడాన్ని అడ్డుకోవు.

ప్రస్తుత ప్రభుత్వ విధానాలు యజమానులకు విరాళాల పరంగా కొంత ప్రోత్సాహకాన్ని అందిస్తూ పురోగతి సాధిస్తున్నాయి. ఇక్కడ అర్హతను మరియు రాయితీని వేరు చేయడం ద్వారా పింఛను సంస్కరణలకు ఒక కొత్త దిశను చూపవచ్చు.

**డిజిటల్ విప్లవం.. మారుతున్న పని సంస్కృతి**

నేడు కార్మిక రంగం వేగంగా మారుతోంది. పాతకాలపు యజమాని–ఉద్యోగి సంబంధాలు పోయి, స్వల్పకాలిక ఒప్పందాలు మరియు బహుళ ఆదాయ మార్గాలు పెరిగాయి. ఈ కొత్త పరిస్థితులకు అనుగుణంగా మన సామాజిక భద్రతా వ్యవస్థ మారాలి. భారతదేశం వద్ద ఉన్న ప్రపంచ స్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాలు ఇక్కడ కీలక పాత్ర పోషిస్తాయి. వ్యక్తులు, సంస్థలు మరియు వివిధ వేదికల మధ్య జరిగే ప్రతి లావాదేవీని గమనిస్తూ, డిజిటల్ ఆధారాల ద్వారా విరాళాల సేకరణను సులభతరం చేయవచ్చు.

ప్రస్తుతానికి భారతదేశంలో పింఛను పొందే అర్హత ఉన్న వారి కంటే విరాళాలు ఇచ్చే యువ కార్మికులు సుమారు మూడు రెట్లు ఎక్కువగా ఉన్నారు. ఇది దేశానికి దక్కిన ఒక గొప్ప అవకాశం. ఈ అనుకూలమైన జనాభా నిష్పత్తి ఎక్కువ కాలం ఉండకపోవచ్చు. కాబట్టి, ఇప్పుడే సరైన విధాన నిర్ణయాలు తీసుకోవాలి. పింఛను వ్యవస్థల మనుగడ అనేది ఎంతమంది కార్మికులు ఈ వ్యవస్థలో భాగస్వామ్యమయ్యారు మరియు ఎంత కాలం అందులో కొనసాగారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

భారతదేశం వికసిత్ భారత్ లక్ష్యం దిశగా పయనిస్తున్న తరుణంలో, కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే సరిపోదు. శ్రమజీవుల జీవితాల్లో గౌరవం మరియు భవిష్యత్తుపై ధీమా ఉండాలి. పదవీ విరమణ వరకు పింఛను నిధిని సురక్షితం చేయడం ద్వారా కార్మికులకు కనీస ఆదాయ భరోసా కల్పించవచ్చు. కార్మికుడి కష్టానికి తగిన ప్రతిఫలం పదవీ విరమణ తర్వాత కూడా లభించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది

**వెంక గారి భూమయ్య**
సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషణ
9848559863



# ఔరా అనిపించే.. పాండవుల గుట్ట అందాలు. .





జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం నారాయణపురం రావులపల్లి శివారులోని ప్రకృతి రమణీయంగా ఉన్న పాండవుల గుట్టలు చూపరులను కనువిందు చేస్తాయి. హనుమకొండ భూపాలపల్లి ప్రధాన రహదారికి సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్న పాండవుల గుట్టలు ఆకర్షణీయంగా ఉండి గుట్టల మీద గుట్టలు పేర్చినట్లు అందరిని కట్టిపడేస్తూ నిత్యము పాండవుల గుట్టకు పర్యాటకులు వచ్చేలా అందరినీ మైమరింపుకు గురిచేస్తున్నాయి. పురాతన కాలంలో ఏర్పడినటువంటి ఈ గుట్టలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణ లేక నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. గతంలో పాండవుల గుట్ట అభివృద్ధికి ఇతోధి కంగా కృషి చేస్తామని చెప్పిన పాలకులు వాటిని ఆదమరిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బొర్రా గుహలను తలపించే విధంగా రేగొండ మండలం లోని రావులపల్లె శివారులో



గల ఈ పాండవుల గుట్టలు నిజంగా చూపరు లకు కనువిందు చేస్తూ ఔరా అనిపిస్తాయి. ప్రతి శని ఆదివారాల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పాండవుల గుట్టలకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు చేరుకొని ఇక్కడ విడిది చేస్తారు. ముఖ్యంగా రాక్ క్లైమ్బింగ్ పాండవుల గుట్టలో ప్రసిద్ధి.ఇక్కడికి వెళితే చెప్పరాని అనుభూతి. చుట్టూ పచ్చని పకృతి తో, బిన్న రకాల పక్షుల కిలకిల రావాలు తో వీనుల విందు చేస్తూ అద్భుతమైన సోయగాలతో కట్టిపడేసే ఈ గుట్టలను ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధి చేయాలి. ఎదురు పాండవులు వేసి వున్న రాతి చిత్రాలు అతి పురాతనమయినవి.ఈ చిత్రాలు ఏడు అడుగుల పొడవు వున్నాయి. ఇక్కడి గొంతెమ్మ గుహలోచేతి ముద్రలు,లిపులు ఉన్నాయి.ముదురు ఎరుపు రంగు లోకుడి చేతి ముద్రలు వున్నాయి.గుహ బయట వీరుల యుద్ధ సన్నివేశం చిత్రించబడి ఉంది.దీని గీతలు,రంగు ను బట్టి ఈ బొమ్మ పూర్వ కాలం నాటిదని తెలుస్తూ ఉంది. పాండవుల గుట్ట లోముక్యం గా ఎదురు పాండవులు, పోతి రాజు చెలిమే, మేకల బండ,ముంగిస బండ, తుపాకుల గుండు,చూడాల్సిన ప్రాంతాలు. ఇక్కడ ఆరు,ఏడు శతాబ్దాల నాటి లిపితో రాసిన రాతలు కనిపిస్తాయి.మధ్య ప్రదేశ్ లోని బింబెత్క గుహల లోని రాతి చిత్రాలకన్న పురాతనమైనవిగా భావిస్తూ వున్నారు. ఈ గుట్టలు సుమారు మూడు వేల ఎకరాల విస్తీర్ణంలో వున్నట్లు తెలుస్తోంది.ఇవి సున్నపు రాతి గుట్టలు.ఉలి తో చెక్క కుండానే ఈ రాళ్లు శిల్పాల రూపాలుగా మారాయి.సింహం,మొసలి,మనిషి ముఖం, రామ చిలుక, నంది ఇలా పలు ఆకృతుల లో కనిపిస్తూ కనువిందు చేస్తాయి.ఈ జిల్లా లోని ఉద్యోగ,ఉపాధ్యాయులు సెలవు దినాలలో కుటుంబ సభ్యుల తో వెళ్లి సరదాగా గడుపుతారు.చుట్టూ పక్కల ఉన్నత, పాఠశాల,ప్రాథమిక పాఠశాల విద్యా ర్తులు కూడా ఇక్కడికి వచ్చి ఎంజాయ్ చేస్తారు.పక్కనే రామన్న గూడెం తండా,జూబ్లీ నగర్ గ్రామాలు ఒక వైపు,మరో పక్క కొత్త పల్లి,గ్రామం వుంది. గతంలో ఇక్కడ హోటల్,వుండేవి.ప్రస్తుతం మూత పడింది.కొత్త పల్లి రహదారి నుండి పాండవుల గుట్ట కి వెళ్ళే రోడ్డు పూర్తిగా దెబ్బతింది. మరమ్మత్తు చేయాలని,కనీస వసతులు కల్పించాలని మనవి. ప్రభుత్వం ,స్థానిక శాసన సభ్యులు పాండవుల గుట్టలును అభివృద్ధి చేయాలి.

**కామిడి సతీష్ రెడ్డి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా...
9848445134..



**టాప్ 10 బిలియనీర్లు.. వారు తినే ఆహారం**

జెఫ్ బెజోస్ బ్రేక్‌ఫాస్ట్‌ను ఫ్యామిలీతో కలిసి ప్రశాంతంగా తినడం అతని అలవాటు. ఆక్టోపస్ వంటి ఎక్స్‌పెరిమెంటల్ ఫుడ్ కూడా ట్రై చేస్తుంది.



# వార్డుల్లో ముమ్మరంగా బీజేపీ ప్రచారం..





- **4వ వార్డు ప్రచారంలో కౌన్సిలర్ అభ్యర్థి కొండా శ్వేతా సత్య యాదవ్**

**ముద్ర, నారాయణపేట :**





జిల్లా కేంద్రంలో ఉన్న ఆసుపత్రిని 12కిలోమీటర్ల సుదూరంలో ఉన్నప్రాంతానికి తరలించడం జిల్లా కేంద్రంలోని రోగులపాలిట కాంగ్రెస్ శాపంగా మారిందని 4వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి కొండా శ్వేతా సత్య యాదవ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ హామీలు తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. కాంగ్రెస్లో అసలు ఎమ్మెల్యే ఎవరో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. బిజెపి ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజలు కమలం పువ్వు గుర్తుకు మాత్రమే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

**10వ వార్డులో....**

**కౌన్సిలర్ అభ్యర్థి సిద్ది విశాలాక్షి వెంకట్రాములు**

నారాయణపేట మున్సిపాలిటీ పరిధి పదో వార్డులో అఖండ మెజార్టీతో బిజెపి గెలుపు కోసం కృషి చేద్దామని కౌన్సిలర్ అభ్యర్థి సిద్ది విశాలాక్షి వెంకట్ రాములు అన్నారు. బిజెపి నాయకులు నాగురావు నామాజీ, వార్డు ఇన్చార్జ్ జ్యోతి సాయిబన్న ఆధ్వర్యంలో శుక్రవారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వివరించారు. సన్నబియ్యం వంటి పథకాలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. గత రెండేళ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యమని ఓటర్లకు వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

**21వ వార్డులో...**

పట్టణంలోని 21 వ వార్డులో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి కమలాపూర్ ప్రభాకర్ ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తన వార్డు బిజెపికి కంచుకోట అని పేర్కొన్నారు. తన వార్డు పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వార్డులో ఉన్న ఓటర్లు ఆదరించి ఆశీర్వదిస్తే వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మాటిచ్చారు. వార్డులో మెరుగైన వసతులు కల్పించేందుకు తోడ్పాటు అందిస్తున్నారు. కాంగ్రెస్ అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు.

**16 వార్డులో....**

పట్టణంలోని 16వ వార్డులో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని కౌన్సిలర్ అభ్యర్థి కమలాపూర్ అంబికా శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఇంటింటికీ తిరిగి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లతో కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన చేసిన అభివృద్ధి ఏమీ లేదని.... మోసపూరిత హామీలు తప్ప అభివృద్ధి మాత్రం శూన్యం మన్నారు. బిజెపి ద్వారానే పట్టణం, వార్డ్ అభివృద్ధి సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్ని హామీలు ఇచ్చిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. నారాయణపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ రూ. 100 కోట్లు తీసుకు వస్తామని హామీ ఇవ్వడం అందని ద్రాక్ష అన్నట్టే అని ఆరోపించారు.

**1వ వార్డులో.....**

వార్డులో ముమ్మరంగా కౌన్సిలర్ అభ్యర్థి సుతారి సత్య రఘుపాల్ ఇంటింటి ప్రచారం

నారాయణపేట పట్టణంలోని ఒకటో వార్డులో బిజెపి దూసుకుపోతుంది. వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సుతారి సత్య రఘుపాల్ ఇంటింటి ప్రచారం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఓటర్లకు వివరించారు. నారాయణపేటలో బిజెపి మున్సిపల్ హయాంలోనే వార్డులలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హామీలు తప్ప అమలు లేదని పేర్కొన్నారు. తాను కౌన్సిలర్ గా గెలుపొందిన తర్వాత ఎంపీ డీకే అరుణ నిధుల నుంచి వార్డుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజలు ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.



# 3వ వార్డులో కాంగ్రెస్ విజయానికి కృషి చేద్దాం

- **కోసం కృషి చేద్దాం**
- **కౌన్సిలర్ అభ్యర్థి పోలేమోని పద్మ కృష్ణ**

**ముద్ర, నారాయణ పేట :**

నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో అఖండ మెజార్టీతో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేద్దామని కౌన్సిలర్ అభ్యర్థి పోలేమోని పద్మ కృష్ణ అన్నారు. శుక్రవారం 3వ వార్డు పరిధిలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వివరించారు. ఉచిత కరెంటు, మహిళలకు ఫ్రీ బస్సు, దఫాలుగా ఉద్యోగాల నోటిఫికేషన్ వేస్తున్న ఘనత ఒక్కసారి ఓటర్లు ఆలోచించే ఓటు వేయాలన్నారు. గత పదేళ్లలో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమని ఓటర్లకు వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.

# నగరంలో ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం

**ముద్ర, హైదరాబాద్ :**




నగరంలోని పలు ప్రాంతాల్లో అక్రమ ఆక్రమణలు, అనధికార నిర్మాణాలపై హైడ్రా శుక్రవారం కఠిన చర్యలు చేపట్టింది. బోరబండలో 3.20 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోగా, దూలపల్లి గ్రామంలోని సుమారుకుంట చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించింది. అలాగే నాగారం రామకృష్ణ నగర్‌లోని శివాలయానికి చెందిన 1365 గజాల భూమిని ఆక్రమణల నుంచి కాపాడింది. మూడు ప్రాంతాల్లో జరిగిన ఈ చర్యలతో హైడ్రా తన ఉద్దేశాన్ని స్పష్టంగా వెల్లడించింది. మెద్చల్‌మల్కాజిగిరి జిల్లా దుండిగల్-గండిమైసమ్మ మండలం దూలపల్లి గ్రామంలోని సుమారుకుంట చెరువు పరిధిలో సుమారు 11 ఎకరాల మేర అక్రమ కట్టడాలను హైడ్రా తొలగించింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో మట్టి నింపడం, షెడ్డులు, ప్రహరీలు, స్క్రాప్ దుకాణాలు, హోటళ్లు ఏర్పాటు చేయడంతో వర్షకాలంలో సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. చెరువు శిఖం పట్టా భూముల్లో నీరు లేని సమయంలో వ్యవసాయం మాత్రమే చేయాలని, ఇతర నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధమని హైడ్రా స్పష్టం చేసింది. ఇక ఖైరతాబాద్ మండలం యూసుఫ్‌గూడ గ్రామం సర్వే నంబర్ 128/1లోని 3.20 ఎకరాల ప్రభుత్వ భూమిపై జరిగిన ఆక్రమణలను హైడ్రా అడ్డుకుంది. తప్పుడు పత్రాలతో 3600 గజాల భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసిన వ్యక్తిపై బోరబండ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అదే విధంగా కీసర మండలం నాగారం రామకృష్ణ నగర్ (హెచ్ఎంఎట్ లేఔట్)లోని శివాలయానికి కేటాయించిన 1365 గజాల భూమి దేవాలయానికేనని నిర్ధారించి, హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది.

# బాల్య వివాహాల నివారణకు సమిష్టి బాధ్యత

**కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**ముద్ర, వనపర్తి :**

దేశంలో బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం ఐడీఓసీ ప్రాంగణంలో రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (ఆర్‌డీఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలన ప్రచార వాహనాన్ని జిల్లా ఎస్పీ డి. సునీతారెడ్డితో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనం వనపర్తి, మహబూబ్‌నగర్, గద్వాల జిల్లాల్లో ఒక్కో జిల్లాలో 10 రోజులపాటు గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్ట ప్రకారం విధించే శిక్షలపై అవగాహన కల్పిస్తుందని తెలిపారు. బాల్య వివాహాల వల్ల తల్లి, బిడ్డల ఆరోగ్యం దెబ్బతిని జీవితాలు ప్రమాదంలో పడతాయని కలెక్టర్ హెచ్చరించారు. బాల్య వివాహాలు చేసే వారిపై ఎలాంటి జాలి లేకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ డి.సునీతారెడ్డి మాట్లాడుతూ ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే 1098 లేదా 100/112 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం బాల్య వివాహాల నివారణపై ప్రతిజ్ఞ చేయడంతోపాటు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్, ఆర్డీఎస్ కోఆర్డినేటర్ చిన్నమ్మ థామస్, ప్రోగ్రాం ఆఫీసర్ చూచేత, సహాయ ప్రోగ్రాం ఆఫీసర్ జూవెద్ ఖురేషి, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, పి.డి. డిఆర్డిఓ ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డిసిపి ఓ రాంబాబు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల అభివృద్ధికి భారీ నిధులు మంజూరు

**ముద్ర, కాప్రా :**

చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి భారీ నిధులు మంజూరు కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సైనిక్‌పూరిలోని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో కాలనీ వాసులు ఆయనను కలిసి, రోడ్ల మంజూరుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే చొరవను ఈ సందర్భంగా వారు ప్రశంసించారు. మంజూరైన నిధుల వివరాల ప్రకారం ఈసీ నగర్‌కు రూ.58 లక్షలు, డీసీ కాలనీకి రూ.44 లక్షలు, శ్రీ సాయి గణేష్ నగర్‌కు రూ.24 లక్షలు కేటాయించారు. సీసీ రోడ్ల నిర్మాణంతో రాకపోకలు మరింత సులభమవుతాయని, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు గణనీయంగా తగ్గుతాయని స్థానికులు తెలిపారు. కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కాలనీ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ గౌడ్, ఒడయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

**ముద్ర, కాప్రా :**

రాధిక చౌరస్తాలో గౌతమ్ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో చిన్నారులతో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై లింగారెడ్డి, ఏఎస్ఐ నర్సింలు వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారుల చేత ప్రజలకు ట్రాఫిక్ రూల్స్ ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా ట్రాఫిక్ సిగ్నల్‌స్‌ను ఎలా పాటించాలి, రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాహనదారులు నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎంవీ శేషు కుమారి, పిపిటి ఇన్చార్జ్ శ్వేతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జి మంత్రి ప్రచారం



**ముద్ర, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి :**

రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో మున్సిపాలిటీలోని 1వ , 6వ , 50వ , 51వ , 60వ డివిజన్లలో పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులతో పాదయాత్రగా ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు, పార్టీ శ్రేణులకు వివరించారు . ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పార్టీలకు అతీతంగా రేషన్ కార్డులను ఇచ్చామన్నారు. సన్నబియ్యం , ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు. మహిళ సాధికారతే లక్ష్యంగా మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలను అందిస్తున్నామన్నారు. పాలమూరు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు. భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రచారం నిర్వహించారు . ఎన్నికల ప్రచారం లో భాగంగా మహబూబ్ నగర్ లోని ఏనుగొండ, అంబేద్కర్ చౌరస్తా, పాత పాలమూరు చౌరస్తా కూడళ్లలో కార్యకర్తలతో కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. 60డివిజన్లలో కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలను, పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సంజీవ్ కుమార్,జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సంజీవ్, డా.రాజీవ్ , మిథున్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్-బీజేపీ మధ్య రహస్య దోస్తీ

- **వికారాబాద్ అభివృద్ధికి వందల కోట్ల నిధులు : మంత్రి శ్రీధర్‌బాబు**

**ముద్ర, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**




బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రహస్యంగా దోస్తీ చేస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నాయని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. వికారాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అందిస్తాయన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. వికారాబాద్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, ఇందుకు వందల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తామని శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవులను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు బొంతు రామ్మోహన్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి, చైర్మన్ అభ్యర్థి అనన్యతోపాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్‌లో పొరపాట్లకు తావివ్వొద్దు : కలెక్టర్ ఆదర్శ్ సురభి

**ముద్ర, వనపర్తి :**

మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు, టెండర్ ఓట్లు పడకుండా కఠిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం పెబ్బేరు, కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్‌లలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పోలింగ్‌కు వచ్చే ఓటర్ల గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఏవైనా అనుమానాలు ఉంటే అదనపు గుర్తింపు కార్డుతో ధృవీకరించాలన్నారు. ఓటు వేసిన అనంతరం ఓటరు వేలికి సిరా చుక్కను స్పష్టంగా పెట్టాలని, బ్యాలెట్ పేపర్లు బయటకు తీసుకెళ్లకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల తనిఖీ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. పెబ్బేరు, కొత్తకోట మున్సిపల్ కార్యాలయాల్లో కొనసాగుతున్న బ్యాలెట్ పేపర్ల తనిఖీని ఆయన పరిశీలించారు. ఫారం 7లో ఉన్న వివరాలకు అనుగుణంగా బ్యాలెట్ పేపర్లలోని సమాచారం సరైందో లేదో పూర్తిగా పరిశీలించాలని సూచించారు. ఒకే అభ్యర్థి పేరు వేర్వేరు వార్డుల్లో పునరావృతం కాకుండా చూసుకోవాలని, అభ్యర్థులందరికీ కౌంటింగ్ నోటీసులు ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఆయా మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 07-02-2026
www.mudranews.in | @mudranews



**టాప్ 10 బిలియనీర్లు.. వారు తినే ఆహారం**

లారీ ఎల్లిసన్



వెజిటేరియన్, ఆర్గానిక్ ఫుడ్‌కు ప్రాధాన్యత ఇస్తాడు. ఫిట్‌నెస్ కోసం కచ్చితమైన డైట్ ఫాలో అవుతాడు.

## మహిళా, శిశు సంక్షేమానికి శుక్రవారం సభ

### ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోండి
### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**ముద్ర, కరీంనగర్:**
మహిళలు, పిల్లల సంక్షేమానికి, అభివృద్ధికి శుక్రవారం సభ ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రామడుగు మండలం తిరుమలపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల సంక్షేమానికి ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రవేశపెట్టి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని సర్కారు ఆసుపత్రిలో నిర్వహించే ఆరోగ్య మహిళ ద్వారా ముందస్తుగా వ్యాధులను గుర్తించి నయం చేయించుకోవచ్చని అన్నారు. శుక్రవారం సభలోను మహిళలు వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందవచ్చని సూచించారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ లో డబ్బు వృథా చేసుకోవద్దని సూచించారు. అవసరమైన వారికి వైద్య సిబ్బంది ఇంటికి సైతం మాత్రలు తెచ్చి ఇస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలను చేర్పించడం ద్వారా చదువుతోపాటు పోషణపై దృష్టి సారిస్తారని అన్నారు. లోప పోషణను నివారించేందుకు అంగన్వాడీలో అన్ని చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తిరుమలాపూర్ గ్రామంలో 30 సం.లు దాటిన వాళ్లు 800 మంది ఉండగా 127 మంది బీపీ మందులు, 58 మంది షుగర్ గోలీలు ప్రభుత్వ ఆసుపత్రి నుండి స్వీకరిస్తున్నారని తెలిపారు. గ్రామానికి చెందిన ఇద్దరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ అయ్యారని తెలిపారు. అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, తహసీల్దారు రాజేశ్వరి, సర్పంచ్ మోడీ రవీందర్, ఉప సర్పంచ్ కట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో హద్దు మీరితే చర్యలు

### - ఎస్పీ జానకి షర్మిల



**ముద్ర ప్రతినిధి, నిర్మల్:**
మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే, విద్వేష పూరిత ప్రసంగాలు చేయడం, వాటిని వైరల్ చేయటానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డా.జి. జానకి షర్మిల హెచ్చరించారు. ఇటీవల వైరల్‌గా మారిన ఓ ఘటన నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, పట్టణంలోని ఎంఐఎం వార్డు అభ్యర్థి, నాంపల్లి ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా వేదికల్లో అసభ్యకరమైన, అవమానకరమైన, విద్వేషపూరిత పోస్టులు, వీడియోలు లేదా వ్యాఖ్యలను ఫార్వర్డ్ చేసిన వారితో పాటు గ్రూప్ అడ్మిన్లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ద్వారా శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కరీంనగర్ లో చేతులెత్తేసిన కాంగ్రెస్

- ఓడిపోతుందని తెలిసే కరీంనగర్ కు సీఎం రాకుండా పారిపోయారు
- ఎంఐఎంకు కాంగ్రెస్ మేయర్ పదవి ఆఫర్ - ముస్లిం ఓట్ల కోసం లోపాయికారి ఒప్పందం
- గంగుల నీ ముఖం మోదీకి తెలుసా? - కేంద్రం నిధులిస్తే... అవి మేమే తెచ్చామనడానికి సిగ్గు లేదా?
- ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్



**ముద్ర ప్రతినిధి, కరీంనగర్:**
కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతులెత్తేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా ఈ సమాచారం రావడంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ కు రాకుండా చొప్పదండికే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఘోర ఓటమి తథ్యమని తెలిసిన కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంకు మేయర్ పదవి ఇచ్చేందుకు లోపాయికారీ ఒప్పందం చేసుకుందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కు కేంద్రం నుండి నిధులు తెచ్చి నేను అభివృద్ధి చేస్తే.. మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆ నిధులు తామే తెచ్చానని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. "గంగులా నేనడుగుతున్నా... నువ్వెవరో మోదీకి తెలుసా? నీ ముఖం ఎన్నడైనా చూసిండా? బీఆర్ఎస్ అడిగితే నిధులిస్తారా? బీజేపీ అడిగితే నిధులిస్తారా? అసలు అవన్నీ కేంద్ర నిధులా కాదా?" అని ప్రశ్నించారు.

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 10, 11, 55, 37, 48, 21, 22 డివిజన్ల అభ్యర్థులు డి.శంకర్, పండుగ స్వప్న, గుగ్గిళ్లపు మంజులా రమేశ్, కోడూరి ఏపీపీ చంద్ర టింకు, కర్ర పద్మ, కొండపల్లి సతీష్, బండ రమణారెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో బండి సంజయ్ మాట్లాడారు.

కేంద్ర నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేయించి నేను బుక్ లెట్ ఇంటింటికీ పంపిస్తుంటే... మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ భయమేసి ఇప్పుడు కరపత్రం కొట్టించి మేమే కేంద్రం నుండి నిధులు తెచ్చారని చెప్పడం సిగ్గు చేటన్నారు. ఇప్పుడు కూడా కరీంనగర్ కార్పొరేషన్ కు రూ.50 కోట్ల నిధులు వచ్చి రడీగా ఉన్నయని తెలిపారు. నేను నిధులు తెస్తే... గంగుల కమలాకర్ మనుషులు కబ్జాలు చేయడం తప్ప చేసిందేమి లేదన్నారు. ఇగ ఇక్కడున్న కాంగ్రెస్ నేతల గురించి చెప్పాల్సిన పనే లేదు. అట్లాంటి పార్టీకి ఎందుకు ఓటేయాలి? 6 గ్యారంటీలను అమలు చేశారా? పేదలకు ఇండ్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. పొరపాటున కాంగ్రెస్ కు ఓటేస్తే ఎన్నికలైన వెంటనే ఇంటి పన్ను, నల్లాపన్ను సహా అన్ని రకాల పన్నులు పెంచి ప్రజల నడ్డి విరగ్గొడతారని బండి సంజయ్ హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టండి

### మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**ముద్ర, ప్రతినిధి, నిర్మల్:**
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకే పట్టం కట్టాలని, అధికార పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి సాధ్యపడుతుందని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని వెంకటాపూర్ వార్డులో శుక్రవారం ఆయన మాజీ ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే అభివృద్ధికి బాటలు వేసినట్లవుతుందన్నారు. నిర్మల్ పురపాలక సంఘంపై కాంగ్రెస్ పతాకాన్ని ఎగురవేయాలని ఆయన కోరారు.



## పోటాపోటీ ప్రచారంలో బీజేపీ, కాంగ్రెస్

**ముద్ర ప్రతినిధి, నిర్మల్:**
ఎన్నికల తేదీలు సమీపిస్తుండడంతో ప్రధాన పార్టీలు తమ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశాయి. వార్డుల వారిగా ఇంటింటి ప్రచారంతోపాటు కార్నర్ మీటింగ్ లు కూడా కొనసాగిస్తున్నాయి. ప్రధానంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలు బిఆర్ఎస్ తో పోలిస్తే ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పట్టణంలో సమావేశాలు ఏర్పాటు చేసి. కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు అరికట్టాలంటే బిజెపికి పట్టం కట్టాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. కాంగ్రెస్ పక్షాన నియోజక వర్గ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరిరావు, మాజీ మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అధికార పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని వారు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. బిఆర్ఎస్ పక్షాన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

### కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం
## మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి



**ముద్ర, కరీంనగర్:**
కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశలోనే కరీంనగర్ కు స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందని, కేంద్రం ఇచ్చిన నిధులతోనే పట్టణ రూపురేఖలు మారాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ పట్టణం 50 డివిజన్లో శుక్రవారం బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి బోయినపల్లి ప్రవీణ్ కుమార్ తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి పట్ల కాంగ్రెస్, బిఆర్ఎస్ లు నిర్లక్ష్యంగా వ్యవహరించాయన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవిర్భావ అనంతరం కాంగ్రెస్ కు అధికారం అప్పచెప్పిన, గతంలో రెండు పర్యాయాలు బిఆర్ఎస్ కు అప్పగిస్తే పట్టణ అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని విమర్శించారు. కార్పొరేషన్ లో బిజెపి అధికారంలో లేకపోయినా కరీంనగర్ అభివృద్ధి చెందాలనే ఏకైక సంకల్పంతో మోడీ ప్రభుత్వం స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందని తెలిపారు. కరీంనగర్కు స్మార్ట్ సిటీ హోదా లభించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం వందల కోట్ల నిధులను పట్టణ అభివృద్ధి కోసం కేటాయించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం ఇచ్చిన నిధులతోనే పట్టణ రూపురేఖలు మారాయన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

కరీంనగర్ లోని 50 వ డివిజన్ బిజెపి అడ్డ అన్నారు. ఇక్కడ డివిజన్ నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయిన్పల్లి ప్రవీణ్ కుమార్ ను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరవేసే లక్ష్యంగా బిజెపి శ్రేణులు పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**ముద్ర ప్రతినిధి, నిర్మల్:**



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా మున్సిపల్ బరిలో ఉన్న అభ్యర్థులను గెలిపించాలని నిర్మల్ నియోజక వర్గ ఇంచార్జి కె శ్రీహరి రావు, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 3వ వార్డ్ అభ్యర్థి ధర్మాజీ శ్రీనివాస్ ను గెలిపించాలని కోరుతూ శాస్త్రి నగర్, బోయివాడలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి అప్పాల కావ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల అనురాధ గణేష్, కాంగ్రెస్ నాయకులు రాజేందర్, కొట్టె శేఖర్ మాజీ జడ్పీటీసీ మారుతీ, పూదరి అరవింద్, సబాకలీం, అతీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓడినా తీరు మారని విఠల్ రెడ్డి

### - ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముద్ర ప్రతినిధి, నిర్మల్:**



ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఓడినా ఆయన తీరు మారలేదని ఎమ్మెల్యే రామారావు పటేల్ విమర్శించారు. శుక్రవారం ఆయన భైంసాలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధుల ప్రొసీడింగ్ లకు తాను నిధులు తెచ్చాను అని మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి చెప్పటం సిగ్గుచేటని ఇకనైనా దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ సూచించారు. ఇలాంటి నీచ రాజకీయాలు ఏ మాజీ ఎమ్మెల్యేలు చేయలేదని, ఓడిపోయినా అధికారం ఉందన్న భ్రమలో విఠల్ రెడ్డి గడుపుతున్నారన్నారు. ఇలాంటి రాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అధికారం పోగానే, అధికారం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి చిల్లర రాజకీయాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి తగిన శాస్తి చెబుతామన్నారు. ప్రజాక్షేత్రంలో ఓడిపోయిన వారికి ఓపిక సహనం ఉండాలని అన్నారు.

## భూ కబ్జాదారులు, దోపిడీదారులను బండకేసి కొట్టండి..

### - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**ముద్ర, కరీంనగర్:**



భూకబ్జాదారులు, దోపిడీదారులకు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి 1వ డివిజన్‌లో కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థిని అట్టేపు అంజలి ప్రభకు మద్దతుగా జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు భూకబ్జాలు, దౌర్జన్యాలతో కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. అలాంటి వారిని మళ్లీ గెలిపించవద్దని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమని, ఈ డివిజన్‌లో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అవినీతిని అంతం చేసేందుకు తాను ముందుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న వివేకానంద పాఠశాల 'అవిష్కర్'

### ఘనంగా 43వ వార్షికోత్సవ వేడుకలు



**ముద్ర, కరీంనగర్:**
స్థానిక జగిత్యాల రోడ్ లో గల వివేకానంద రెసిడెన్షియల్ (సి.బీ.ఎస్.ఈ) పాఠశాల 'అవిష్కర్' పేరిట శుక్రవారం నిర్వహించిన 43వ వార్షికోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. రఘురామన్, అతిథులు వేదికపై దీపప్రజ్వలన చేసిన అనంతరం ప్రార్థనా గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది.

ఈ వేడుకల్లో చైర్మన్ డా. సుధాకర్ రావు పోల్సాని, సెక్రటరీ రమా దేవి పోల్సాని, అకడమిక్ డైరెక్టర్ డా. టి. లలితా కుమారి, హానర్ డా. రఘు రామన్ ల ప్రసంగాలు ప్రేరణాత్మకంగా నిలిచాయి.

ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటకాలు సమాజానికి చైతన్యాన్ని నూరిపోసేలా, నృత్యాలు సంస్కృతికి ప్రతిరూపాలుగా, గేయాలు సందేశాత్మకంగా నిలిచాయి. సాంస్కృతిక ప్రదర్శనలలో తెనాలి రామకృష్ణ, భక్త ప్రహ్లాద నాటకం, దేశభక్తి, పండుగలు, భారతదేశం సాధించిన విజయాలు, జాతీయ చిహ్నాలు అంశాలకు సంబంధించిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమంలో పాఠశాల సలహాదారులు డాక్టర్ గంద్ర లక్ష్మణరావు, ప్రధానోపాధ్యాయురాలు రేణుక బలివాడ, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
07.02.2026 శనివారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**టాప్ 10 బిలియనీర్లు.. వారు తినే ఆహారం**

మార్క్ జుకర్‌బర్గ్ ఒకప్పుడు తానే వేటాడిన మాంసం మాత్రమే తినే ఛాలెంజ్ చేశాడు. ఇప్పుడు బ్యాలెన్స్‌డ్ డైట్, ప్రోటీన్ ఫుడ్‌ను ఇష్టపడతాడు.



## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**ముద్ర, పరకాల:**

పరకాల పట్టణం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 10 11 12 వార్డులలో ఆయన వార్డు సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారంతో పరకాల పట్టణంలోని 22 వార్డులను అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటారన్న విశ్వాసాన్ని చైర్మన్ వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు జరుగుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఆయన ఇంటింటికి వెళ్లి ఓటర్లకు వివరిస్తూ ఓటును అభ్యర్థించారు.





## సమ్మెను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

**ముద్ర ప్రతినిధి, భువనగిరి:**

కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి ఉపాధి చట్టం, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన బైక్ ర్యాలీ లో చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. మండలంలోని గ్రామపంచాయతీ, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, వివోఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్కావెంజర్స్, మిషన్ భగీరథ, భవన నిర్మాణం, ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్, హమాలీలతో పాటు పరిశ్రమల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు 16 లక్షల కోట్ల రూపాయల రాయితీనిచ్చిందని, ఒక్కసారి కూడా రైతులకు రుణమాఫీ చేయలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీను, ఓవల్దాస్ హరికృష్ణ నాంపల్లి భాస్కర్, నాయకులు ఉపేందర్, జంగయ్య, కరుణాకర్, షాజహాన్, మాలిక్, శివ, బిక్షపతి, అరుణ్, యాదగిరి, సుధాకర్, మధు, పవన్, వెంకటేష్, సందీప్, గోవింద్, బాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో అధికారుల పాత్ర ముఖ్యమైనది

- **భువనగిరి కలెక్టర్ హనుమంతరావు**

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**



మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర ముఖ్యమైనదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పిఓ, ఏపి.ఓ శిక్షణ తరగతులలో, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పి ఓ, ఏ .పి.ఓ ల శిక్షణ తరగతులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు తూ.చా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి అవగాహనతో, బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. పోలింగ్ రోజున సమయపాలన పాటించడంతోపాటు ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ ప్రకియ ముగిసిన తర్వాత మళ్లీ పోలింగ్ సామగ్రిని జాగ్రత్తగా తీసుకోవాలి రిసెప్షన్ కౌంటర్లలో అప్పగించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, పీఓ లు, ఏపీఓలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**ముద్ర, పరకాల:**

ఇంతకుముందు గెలిచిన వాళ్ళు చేసిన అభివృద్ధి ఏమి లేదని ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే వార్డును అన్నిరంగాల్లోఅభివృద్ధి చేస్తానని 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బాసని దయాకర్ వార్డు ప్రజలను కోరారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన తన మద్దతు దారులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుధ్యం మురుగు కాలువల నిర్మాణం చేపట్టే విధంగా తాను ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారుణ వేణుగోపాల్ తో పాటు మహిళలు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇమ్రాన్‌కు మద్దతుగా ఎమ్మెల్సీ నెల్లికంటి ప్రచారం

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**

భువనగిరి పట్టణంలోని 10వ వార్డులో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గడపగడపకు తిరుగుతూ ఓటర్లను సిలిండర్ గుర్తుపై ఓట్లేసి అభ్యర్థించారు. బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం మద్దతుతో పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి ఎండీ ఇమ్రాన్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి బాలగాని సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, సామల భాస్కర్ నాయకులు గాదెగాని మాణిక్యం చింతల మల్లేష్ బద్దం వెంకట్ రెడ్డి



షర్ఫోద్దిన్ సతీష్ అదిల్ ఇర్ఫాన్ రిజ్వాన్ వార్డు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## అభివృద్ధికి అవకాశమివ్వండి

**ముద్ర, పరకాల:**

తనపై నమ్మకంతో ఓటేసి గెలిపించినట్లయితే 22వ వార్డును పట్టణంలో అత్యంత సుందరంగా అభివృద్ధి చేసి చూపెడతానని టీఆర్ఎస్ అభ్యర్థి ఇంగిలి వీరేష్ రావు వార్డు ప్రజలను కోరారు. శుక్రవారం ఆయన తన మద్దతు దారులలో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులోని వివిధ కాలనీలలో తిరుగుతూ ఓటును అభ్యర్థించారు. 22వ వార్డు నుండి ఇప్పటివరకు గెలుపొందిన అభ్యర్థులు ఏ అభివృద్ధి చేశారో ప్రజలు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి గత ప్రభుత్వ హయాంలో పరకాల పట్టణాన్ని సుందరంగా అభివృద్ధి చేశారని ఆయన తెలిపారు. తనకు అవకాశం



ఇవ్వాలని ఓటర్ల వద్దకు వెళ్లి ప్రభుత్వం చేసిన తప్పిదాలను వివరిస్తూ ఓటును అడిగారు.



## అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా

**ముద్ర, పరకాల:**

తనకు అవకాశం ఇచ్చి గెలిపించాలని 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నల్లెల్ల కుమార్ వార్డు ప్రజలను కోరారు. శుక్రవారం తన మద్దతు దారులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఎలాంటి పదవులు లేనప్పుడు గ్రామ ప్రజల కష్టాలను గుర్తించి పరిష్కారానికి చొరవ తీసుకున్న తాను ఈ ఎన్నికల్లో గెలిచినట్లయితే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపెడతానని అన్నారు.

## యాదగిరిగుట్టలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని 3వ వార్డు, 2వ వార్డు, 12వ వార్డుల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పాటు మిత్రపక్షమైన సీపీఐ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.





## బ్రిడ్జీ నిర్మాణంతో రోడ్డున పడ్డ కుటుంబాలు

- **నష్టపరిహారం చెల్లించాలని కార్పొరేటర్ల డిమాండ్**

**ముద్ర, ఖమ్మం:**

నిజాం కాలంలో మున్నేరుపై నిర్మించిన బ్రిడ్జికు కాలం చెల్లి పోవటంతో, జనాభా విస్తరణతో నూతన బ్రిడ్జి నిర్మాణం అవసరమైన నేపథ్యంలో ఆ పాత బ్రిడ్జి పక్కనే నూతన బ్రిడ్జి (తీగల వంతెన) నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ మార్చి నాటికి బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. త్వరితగతంగా నిర్మాణం పనుల నిమిత్తం సమీపంలోని సొందు షహిద్ దర్గా కాంప్లెక్స్ లోని చాలా దుకాణాలు రోడ్డు వెడల్పు కారణంగా కోల్పోవాల్సిన పరిస్థితి. ఆ షాపులలో పేదలు వివిధ రకాల వ్యాపారాలు నర్వహించుకుంటూ గత పాతిక సంవత్సరాలుగా ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుత నూతన బ్రిడ్జి నిర్మాణం రోడ్డు వెడల్పు నేపథ్యంలో సొంధు షాహిద్ దర్గా కాంప్లెక్స్ లోని అనేక షాపులు నేలమట్టం కానున్నాయి. ఈ షాపులు కోల్పోతున్న పేదలు అకస్మాత్తుగా తమ ఉపాధి అవకాశాలు మృగ్యం కావడంతో దిక్కు తోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ కారణంగా తమతో పాటు తమ కుటుంబాలు కూడా రోడ్డున పడాల్సిన దుస్థితి నెల కొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా కూల్చే యత్నం చేస్తుండంతో అక్కడి షాప్ యాజమాన్యలైన పేదలు ఆందోళన తల పెట్టగా 47వ డివిజన్ కార్పొరేటర్ మాటేటి అరుణ నాగేశ్వరరావు, 35 డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, రెండు డివిజన్ నాయకులు, వారికి సంఘీభావం తెలిపి, వారి ఆందోళనకు మద్దతు పలికారు. షాపుల తో పాటు ఉపాధి కోల్పోతున్న పేదలకు తగు నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే కూల్చివేతల కార్యక్రమం నిర్వహించాలని డిమాండ్ చేశారు.



## ఒక్క అవకాశం ఇవ్వండి

**ముద్ర, పరకాల:**

మొదటిసారిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను ఆదరించి ఓ అవకాశం ఇవ్వాలని టిఆర్ఎస్ అభ్యర్థి తుమ్మల రాణి రవీందర్ వార్డు ప్రజలను కోరారు. శుక్రవారం తన మద్దతు దారులతో కలిసి ఆరవ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మహిళలకు బొట్టు పెట్టే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రచారం చేశారు. తనపై నమ్మకంతో ఓటేసి గెలిపిస్తే వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపెడతానని తుమ్మల రాణి రవీందర్ తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై క్షేత్ర సందర్శన

**ముద్ర, నడిగూడెం:**

నడిగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) గడ్డిపల్లి, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్) ప్రాజెక్టు కింద కృషి సఖీలకు నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం నాలుగో రోజు సిరిపురం గ్రామం, నడిగూడెం మండలంలో సమీకృత ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై క్షేత్ర సందర్శన చేసినట్లు కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి.నరేష్ అండ్ ఎ.కిరణ్ తెలిపారు. సిరిపురం గ్రామ రైతు వశీకర్ల శేషు కుమార్ 1.5 ఎకరంలో సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ, ఉద్యాన పంటలు, గొర్రెలు, నాటు కోళ్ల పెంపకం, గడ్డిజాతి పంటలు పండ్ల తోటలలో సమగ్ర ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించి రైతులకు ఆదాయాన్ని పెంచే విధానాన్ని రైతులకు వివరించారు. కే.వి.కే మృత్తిక శాస్త్రవేత్త డి .నరేష్ అండ్ ఏ.కిరణ్ పాల్గొని, జీవామృతం, ఘన జీవామృతం, వేస్ట్ డీకంపోజర్ అండ్ వర్మి కంపోస్ట్, తయారు చేసుకొని వాడటం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోని భూసార పెంచుకోవచ్చని ప్రాక్టికల్ గా తయారు చేసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే శాస్త్రవేత్తలు డి.నరేష్, ఎ.కిరణ్ ఈ కార్యక్రమంలో డీపిడీ (ఏటీఎంఏ) జి. నివేదిత, వ్యవసాయ అధికారులు కే.మల్లారెడ్డి, బి .భువనేశ్వరి, అభ్యుదయ సేంద్రియ రైతు వి.శేషు కుమార్, సిరి ఫౌండేషన్ చైర్మన్ ఎం.గోపయ్య, 30 మంది కృషి సఖీలు పాల్గొన్నారు.






## ప్రణాళిక ప్రకారం చదవాలి

- **జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ**

**ముద్ర ప్రతినిధి, భువనగిరి:**

విద్యార్థులు రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఒక ప్రణాళిక వేసుకొని కష్టపడి చదవాలని జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ అన్నారు. శుక్రవారం భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా రెవెన్యూ అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల హాజరు, బోధన విధానం, పరీక్షల సన్నద్ధత పై విద్యార్థులను వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివితే మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించవచ్చని ప్రోత్సహించారు.



## ప్రజా పాలనలో యూరియా లేదు

- **సొసైటీకి తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన రైతులు**

**చిలుకూరు, ముద్ర:**

రాష్ట్రప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన యూరియా యాప్ ను రద్దు చేయాలని చిలుకూరు మండల కేంద్రంలో ఉన్న సొసైటీకి తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన రైతులు ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ..పెద్ద సెల్ (టచ్ సెల్) ఉన్న రైతులే యాప్ ద్వారా యూరియా ఆన్లైన్ చేసుకుంటున్నారని కీ ప్యాడ్ సెల్ ఫోన్లు ఉన్న రైతుల పరిస్థితి ఏంటి అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆన్లైన్ యాప్ రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. యాప్ రద్దు చేయకపోతే యూరియా అందక రైతులకు గత్యంతరం లేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో పది మేక పిల్లల మృతి

**ముద్ర, నడిగూడెం:**

వీధి కుక్కల దాడిలో మేకపిల్లలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కోడిపుంజుల గూడెం గ్రామంలో చోటుచుసుకుంది. గ్రామానికి చెందిన తీగల శ్రీనుకు చెందిన మేకల మందపై వీధి కుక్కలు గుంపుగా ఒక్కసారి పాకలోకి చొరబడి దాడి చేయడంతో 10 మేకపిల్లలు అక్కడికక్కడే మృతి చెందడంతో బాధితుడు కన్నీటి పర్యంతమైనాడు. సుమారు రూ.40 వేలలు నష్టం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
08.02.2026 శనివారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**టాప్ 10 బిలియనీర్లు.. వారు తినే ఆహారం**



వారెన్ బఫెట్
కోక్, బర్గర్, ఫ్రెంచ్ ఫ్రైస్ అతని రోజువారీ ఆహారం.
"నాకు నచ్చిందే ఆరోగ్యకరం" అన్నదే అతని ఫిలాసఫీ.

# హెల్ప్ డెస్క్ ఏర్పాటు

- **జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య**

**సంగారెడ్డి, ముద్ర ప్రతినిధి:**



జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు, సందేహాలను నివృత్తి చేయడానికి జిల్లా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, అభ్యంతరాలు, సమాచారం కోసం ప్రజలు హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ 81253 52721 కు కాల్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ హెల్ప్ డెస్క్ మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ సెలవు రోజులు సహా 24 గంటలు, మూడు షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తూ నిరంతరంగా పని చేస్తుందని తెలిపారు. హెల్ప్ డెస్క్‌కు అందే ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేస్తారన్నారు. పరిశీలన అనంతరం ఎన్నికల నిబంధనలు ,మార్గదర్శకాల మేరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజలు ఈ హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# సతులు, తనయుల కోసం మాజీ చైర్మన్ల తాపత్రయం







**ముద్ర ప్రతినిధి, మెదక్:**

మున్సిపల్ ఎన్నికల్లో సతుల కోసం పతులు, తనయుల కోసం తండ్రులు పడరాని పాట్లు పడుతున్నారు. మెదక్ మున్సిపాలిటీలో ఈసారి జరుగుతున్న ఎన్నికల్లో మాజీ చైర్మన్లు తమ సతుల గెలుపు కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. అలాగే తమ తనయుల కోసం కూడా తీవ్రంగా శ్రమిస్తున్నారు. మెదక్ లో మాజీ చైర్మన్లు బట్టి జగపతి కుమారుడు ఉదయ్ కుమార్(బీఆర్ఎస్) 29వ వార్డులో, అలాగే 17వ వార్డులో బీఆర్ఎస్ తరపున పోటీలో ఉన్న తన సతీమణి బట్టి లలిత గెలుపు కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. తొడుపునూరి చంద్రపాల్ తన తనయుడు శివ రామకృష్ణ (కాంగ్రెస్) 31వ వార్డులో గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. అలాగే 15వ వార్డులో అరెళ్ల గాయత్రీ హ్యాట్రిక్ విజయం కోసం మాజీ చైర్మన్ అరెళ్ల మల్లిఖార్జున్ గౌడ్, మాజీ చైర్పర్సన్ కొండన్ సావిత్రి (బీఆర్ఎస్) 11వ వార్డులో గెలుపు కోసం భర్త సురేందర్ గౌడ్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. తండ్రులు, భర్తల యత్నం ఎంత వరకు ఫలితమిస్తుందో చూడాలి.

# రైల్వే ప్రైవేటీకరణ ఆపాలి

- **సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన**

**ముద్ర ప్రతినిధి, మెదక్:**



రైల్వే ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ మెదక్ రైల్వే స్టేషన్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి కే.నర్సమ్మ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. జనరల్ బోగీల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో రైల్వేలను ప్రైవేటీకరణ చేస్తోందని ఆరోపించారు. ప్రైవేట్ రైళ్లను కేవలం ఆదాని, అంబానీల లాంటి కార్పొరేట్ల కోసం, వారి లాభాల కోసమే తీసుకొస్తుందని మండిపడ్డారు. ఇప్పటికే అనేక రైల్వే స్టేషన్లను ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగించిందని విమర్శించారు. దీనివల్ల రైల్వే ప్రయాణికులు, ఉద్యోగులు, కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో రైల్వే కార్మికులు ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సంతోష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. మల్లేశం, సత్యం, కార్మికులు రామవ్వ, కమల, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

- **అదనపు కలెక్టర్ హమీద్**

**సిద్దిపేట, ముద్ర ప్రతినిధి:**

జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ అమీద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా స్థాయి సీఎం కప్ క్రీ డల నిర్వహణపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12, 13, 14 తేదీల్లో జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి సీఎం క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలపారు. ఈ క్రీడల్లో డివిజన్ స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన దాదాపు 7 వేలకు పైగా క్రీడాకారులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్ బాల్, , బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్, యోగా, క్యారం, చెస్, కరాటే, బేస్బాల్, బాక్సింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్, హాకీ తదితర 25 క్రీడాంశాలలో పాల్గొననున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. జిల్లా స్థాయి పోటీల నిర్వహణకు వివిధ శాఖలకు విధులను అప్పగించామని చెప్పారు. వాటిని సక్రమంగా నిర్వహించి క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా క్రీడలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మూడు రోజుల పాటు క్రీడలు నిర్వహించే ప్రదేశంలో పారిశుధ్య కార్యక్రమాలు, గ్రౌండ్ ప్రిపరేషన్, విద్యుత్ సౌకర్యం, తాగునీరు, క్రీడాకారులకు భోజనం వసతి, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోటీలు నిర్వహించేందుకు ఫిజికల్ డైరెక్టర్ లు, ఇతర సిబ్బందిని నియమించాలని సూచించారు. గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి వెంకట నర్సయ్య, డిఆర్ డీవో జయదేవ్ ఆర్య, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, డిపీఆర్ వో రవి కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ భూపాల్, ఎస్సిడీఓ హమీద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్, డిస్టిక్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, జడ్పీ డిప్యూటీ సీఈవో, డివిజనల్ పంచాయతీ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

- **ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**ముద్ర ప్రతినిధి, మెదక్:**

వార్డుల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని 24వ వార్డులో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న వారు అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సన్న బియ్యం, ఉచిత కరెంటు, కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నట్లు వివరించారు. మరోసారి మెదక్ ప్రజలను మోసం చేయడానికి సిద్దిపేట నుంచి మాజీ మంత్రి హరీష్ రావు వస్తున్నారని ఆరోపించారు. మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మెదక్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి రాధిక, చంద్రపాల్, గంగాధర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల ఏర్పాటు

- **కలెక్టర్ రాహుల్ రాజ్**

**ముద్ర ప్రతినిధి, మెదక్:**




మున్సిపాలిటీ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం మెదక్ మున్సిపాలిటీలో పోస్టల్ బ్యాలెట్ సెంటర్ ను జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్, నర్సాపూర్, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీల పరిధిలో ఓటర్లుగా ఉన్న ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్య (ఫెసిలిటేషన్) కేంద్రాలకు హాజరై తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ వివరించారు. ఈ నెల 7, 8 తేదీల్లో సాయంత్రం నాలుగు గంటల వరకు వినియోగించుకోవాలని కోరారు. మెదక్ మున్సిపాలిటీ ఓటర్లు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో, తూప్రాన్ మున్సిపాలిటీ ఓటర్లు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో, నర్సాపూర్ మున్సిపాలిటీ ఓటర్లు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో, రామాయంపేట మున్సిపాలిటీ ఓటర్లు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు సౌకర్య కేంద్రంలోనే ఓటు వేసి, సంతకం చేసిన ప్రకటనతో పాటు పోస్టల్ బ్యాలెట్‌ను అదే రోజు సమర్పించాలని తెలిపారు.



# కాంగ్రెస్ కు ఓటేస్తే మరోసారి మోసపోతాం

- **మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ ప్రచారం**

**ముద్ర ప్రతినిధి, మెదక్:**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మరోసారి మోసపోతామని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని 25వ వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కౌన్సిలర్లు గా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండేళ్లలో మెదక్ పట్టణంలో సాధించిన అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. మాటలు తప్ప చేతలు లేవని విమర్శించారు. ఈ ప్రచారంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, మహమ్మద్ సోహైల్, లింగారెడ్డి, షాదీక్ అలీ తదితరులు పాల్గొన్నారు.





# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**ముద్ర, నిజామాబాద్:**

శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో ఆయన మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 20వ వార్డులో బీఆర్ఎస్ బలపరిచిన నస్రిన్ సుల్తానా ఇంతియాజ్ అలీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి వార్డును అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు రాష్ట్రాన్ని అభివృద్ధి దశలో ముందుకు తీసుకెళ్లిందని తెలిపారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.

# మెదక్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

- **పాల్గొన్న ఏఎస్పీ మహేందర్**

**ముద్ర ప్రతినిధి, మెదక్:**

పట్టణంలో శుక్రవారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఏఎస్పీ మహేందర్ ఆధ్వర్యంలో టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి పట్టణంలో ప్రధాన రహదారుల గుండా ఈ ప్రదర్శన కొనసాగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ఓటర్లు నిర్భయంగా, శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, ఇన్స్పెక్టర్ మహేష్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# బకాయి వేతనాలు ఇప్పించాలి

**ముద్ర, నిజామాబాద్:**

పది సంవత్సరాల బకాయి వేతనాలు ఇప్పించి తమను ఆదుకోవాలని నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘాల నేతలు ప్రభుత్వాన్ని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘాల నేతలను బోధన్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే నిజాం షుగర్ కాలనీలకు న్యాయం చేస్తామని, రెండు నెలల్లో ఫ్యాక్టరీని ఓపెన్ చేస్తామని, వేతనాలు ఇప్పిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. కాని రెండేళ్లు దాటినా కార్మికుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

ఫ్యాక్టరీ పునరుద్ధరణపై సాధ్యాసాధ్యులకు గాను కమిటీ వేసిన అది కాలయాపన కమిటీ గానే మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి నిజాం షుగర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు రాక సందర్భంగా తమను అరెస్ట్ చేయడం శోచనీయమని అన్నారు. తమ సమస్యలను సీఎంకు వెల్లడించుకుందామంటే అవకాశం లేకుండా తమను అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కార్మికుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. బోధన్ పోలీసులు అరెస్టు చేసిన వారిలో కార్మిక సంఘాల నాయకులు ఉపేందర్, నాగుల రవిశంకర్ గౌడ్, కుమార స్వామి, శ్రీనివాస్, రాజారామ్ ఉన్నారు.

టాప్ 10 బిలియనీర్లు..
వారు తినే ఆహారం
బిల్ గేట్స్
సింపుల్ హోమ్ ఫుడ్‌ను
ఇష్టపడతాడు.
అప్పుడప్పుడూ బర్గర్‌లను కూడా
ఎంజాయ్ చేశాడు.



# ఏడాదిలో సాఫ్ట్‌వేర్ జాబ్‌లకు ముగింపా?

- **ఏఐతో ఐటీ రంగంలో మొదలైన భారీ ప్రకంపనలు!**

**ముద్ర న్యూస్:**



సాఫ్ట్‌వేర్ రంగం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీ కుదుపునకు లోనవుతోంది. ఇప్పటివరకు ఆటోమేషన్, క్లౌడ్ టెక్నాలజీ వంటి మార్పులను చూసిన ఈ రంగం.. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రూపంలో అసలైన సవాలును ఎదుర్కోబోతోంది. తాజాగా ప్రముఖ ఏఐ సంస్థ ఆంత్రోపిక్ సీఈవో డారియో అమోడై చేసిన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఐటీ నిపుణులు, ఇన్వెస్టర్లను ఉలిక్కిపడేలా చేస్తున్నాయి.

**6 నుంచి 12 నెలల్లోనే 'ఏఐ' ఇంజినీర్లు!**

డారియో అమోడై అంచనా ప్రకారం రాబోయే 6 నుంచి 12 నెలల్లోనే మానవ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల స్థానాన్ని భర్తీ చేయగల అత్యంత శక్తివంతమైన ఏఐ మోడల్స్ అందుబాటులోకి రానున్నాయి. ఇది కేవలం కోడింగ్ రాయడానికే పరిమితం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్ట్‌కు సంబంధించి సాఫ్ట్‌వేర్ డిజైన్ చేయడం.. బగ్స్‌ను తప్పులను గుర్తించి సరిచేయడం.. టెస్టింగ్, డిప్లాయ్‌మెంట్, నిరంతర మెయింటెనెన్స్ సహా ఈ పనులన్నింటినీ ఒక ఏఐ ఏజెంట్ పూర్తి చేయగల స్థాయికి సాంకేతికత చేరుకుందని ఆయన పేర్కొన్నారు. ఇది కార్యరూపం దాల్చితే ఐటీ కంపెనీల పనితీరు పూర్తిగా మారిపోనుంది.

**కుదేలవుతున్న ఇండియన్ ఐటీ స్టాక్స్..**

ఆంత్రోపిక్ విడుదల చేసిన కొత్త ఏఐ ఏజెంట్ డెమో ప్రభావం భారతీయ స్టాక్ మార్కెట్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా భారతీయ ఐటీ దిగ్గజాల భవిష్యత్తుపై ఇన్వెస్టర్లలో ఆందోళన మొదలైంది. కోడింగ్ చేసే పనిని ఏఐ తక్కువ ధరకే పూర్తి చేస్తే లక్షలాది మంది ఉద్యోగులున్న ఐటీ కంపెనీల పరిస్థితి ఏమిటి? అన్న భయం మార్కెట్‌ను వెంటాడుతోంది. ముఖ్యంగా ఫ్రెషర్స్ ఎక్కువగా చేరే సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, మాన్యువల్ టెస్టింగ్, సపోర్ట్ విభాగాల్లో ఉద్యోగ కోత తప్పదని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రాబోయే ఐదేళ్లలో ఎంట్రీ లెవెల్ వైట్ కాలర్ ఉద్యోగాల్లో 50 శాతం కనుమరుగయ్యే ప్రమాదం ఉందని అమోడై హెచ్చరించారు.

**ముగింపు కాదు.. పరివర్తన!**

అయితే ఈ మార్పును ఒక ముగింపుగా చూడలేమని డారియో అమోడై అభిప్రాయపడ్డారు. పారిశ్రామిక విప్లవం వచ్చినప్పుడు శారీరక శ్రమ తగ్గినట్లే ఇప్పుడు ఏఐ వల్ల యాంత్రికమైన కోడింగ్ పని తగ్గుతుందని ఆయన విశ్లేషించారు. కేవలం కోడ్ టైప్ చేసేవారికంటే సమస్యను విశ్లేషించి పరిష్కారం కనుగొనే ఇంజినీర్లకు డిమాండ్ పెరుగుతుంది. ఏఐ మోడల్స్‌ను శిక్షణ ఇవ్వడం, సిస్టమ్ ఆర్కిటెక్చర్ రూపొందించడం వంటి విభాగాల్లో కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయి.

**యువత ఏం చేయాలి?**

మారుతున్న కాలానికి అనుగుణంగా భారతీయ యువత తమను తాము సిద్ధం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏఐని శత్రువుగా కాకుండా శక్తివంతమైన టూల్‌గా వాడుకోవడం నేర్చుకోవాలి. ఒకే ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌కు పరిమితం కాకుండా డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్‌పై పట్టు సాధించాలి. మెషిన్ చేయలేని ఆలోచనను, సృజనాత్మకతను పదును పెట్టుకోవాలి. డారియో అమోడై వ్యాఖ్యలు హెచ్చరిక మాత్రమే కాదు.. కొత్త యుగానికి నాంది. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఏఐతో జతకట్టిన వారే ఈ భవిష్యత్ ఐటీ యుద్ధంలో విజేతలుగా నిలుస్తారు.

# కేసీఆర్‌ను జాతిపిత అంటే ఒప్పుకోను

- **సెంటిమెంట్ ను రాజకీయాల కోసం వాడుకోవద్దు**
- **టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం**

**ముద్ర, హైదరాబాద్:**



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జాతిపిత అంటే తాను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోనని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. సెంటిమెంట్‌ను రాజకీయాల కోసం వాడుకోవడం ఏంటని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ ఏనాడూ పట్టించుకోలేదని గుర్తుచేశారు. వ్యక్తిగత అవసరాల కోసం తెలంగాణ అస్థిత్వాన్ని వాడుకోవడం చాలా పెద్ద తప్పు అన్నారు. జాతిపిత అనే బిరుదు ఎవరికి వారు పెట్టుకోవడం కాదు.. అది ప్రజలు ఇవ్వాలని చెప్పారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల వేళ రాష్ట్రంలో రాజకీయాలు హీటెక్కుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల దృష్టిని ఆకర్శించేందుకు కొందరు నానా తంటాలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. అయితే రాజకీయాలు చేసుకునేందుకూ ఓ హద్దు ఉంటుందన్నారు. సెంటిమెంట్‌తో ప్రజల మనోభావాలు దెబ్బతీయవద్దని సూచించారు.

# కానిస్టేబుళ్ల కుటుంబాలకు రూ.కోటి సాయం

- **చెక్కులు అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి**

**ముద్ర, తెలంగాణ బ్యూరో:**

ఇటీవల విధి నిర్వహణలో మరణించిన నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి ఆర్థిక సాయం అందజేసింది. దీంతో పాటు గతేడాది అక్టోబర్ లో డ్యూటీ చేస్తుండగా దుండగుల చేతిలో కత్తి పోటుకి గురై మృతి చెందిన పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇచ్చింది. నిజామాబాద్‌లో ఈ సహాయానికి సంబంధించిన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అందజేశారు. గత నెల 23న నిజామాబాద్‌లో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను పట్టుకునేందుకు ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా సౌమ్య ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్రమ రవాణాదారులు ఆమెను వాహనంతో ఢీకొట్టారు. దీంతో తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ నిమ్స్‌లో సౌమ్యకు చికిత్స పొందుతూ మృతిచెందారు. దీంతో ప్రభుత్వం మృతురాలి కుటుంబానికి అండగా నిలిచింది.



# సొంత పార్టీ నేతలే నా గొంతు కోసే యత్నం..

- **ఫిరాయించిన ఎమ్మెల్యేలకే ప్రాధాన్యం ఇస్తున్నారు**
- **మున్సిపల్ ఎన్నికల్లో నా వాళ్లకు టికెట్లు తక్కువ ఇచ్చారు**
- **సీఎంపై కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి అసహనం**

**ముద్ర, జగిత్యాల:**

సొంత పార్టీ నేతలే తన గొంతు కోద్దామని చూస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ఆరోపించారు. నా గొంతు కోయాలంటే ముందు నా కార్యకర్తలను దాటి రావాల్సి ఉంటుందన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితం గడిపిన తనకు.. రాజకీయాల్లో చివరి రోజుల్లో బాధపెడుతున్నారని భావోద్వేగానికి లోనయ్యారు. శుక్రవారం జగిత్యాలలో ఆయన పార్టీ కార్యకర్తల ముందు కన్నీళ్లు పెట్టుకున్నారు. ప్రస్తుతం జరుగుతోన్న మున్సిపల్ ఎన్నికల్లో తన వాళ్లకు టికెట్లు ఇవ్వలేదని ఆవేదన చెందారు. అదే ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే సంజయ్ కే పార్టీలో ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టాలని చెప్పిన వ్యాఖ్యలను జీవన్ రెడ్డి గుర్తు చేశారు. ఆయన సీఎం అయ్యాక ఇప్పుడు పార్టీ మారిన ఎమ్మెల్యేలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రేవంత్ రెడ్డి మాదిరిగా ఎవరినీ రాళ్లతో కొట్టొద్దన్న జీవన్ రెడ్డి.. వారిని ఓట్లతో కొడదామని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన వర్గాన్ని పక్కనపెట్టి .. తనతోపాటు బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన వారిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. సంజయ్ కుమార్ తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని చెబుతున్నారని, కానీ కాంగ్రెస్ జెండా పట్టుకుని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌లోనే ఉన్నా అంటూ సంజయ్ కాంగ్రెస్ జెండాను ఎత్తుకుపోయాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడ్డారని జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.



# గద్దర్ ఆలోచనలు అమలు చేస్తాం

- **ఉగాది రోజున ఘనంగా గద్దర్ అవార్డులు**
- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ముద్ర, తెలంగాణ బ్యూరో:**




గద్దర్ ఆలోచనలను అమలు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం ప్రసాద్ లాబ్స్ లో గద్దర్ ఫిలిం అవార్డుల సందర్భంగా సినిమాల స్క్రీనింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరిట నిర్వహిస్తోన్న ఫిలిం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని వచ్చే ఉగాది రోజున ఘనంగా నిర్వహించాలని ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ను ఆదేశించారు. అందుకు అవసరమైన అన్ని రకాల సహకారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. సామాజిక మార్పు కోసం గద్దర్ కళలను ఉపయోగించి, ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు అని కొనియాడారు. అందుకే ప్రజా ప్రభుత్వం గతేడాదే ఆయన పేరిట సినిమా అవార్డులను ప్రారంభించిందని గుర్తు చేశారు. గద్దర్ చివరి రోజుల్లో ఆయనతో తాను ఎక్కువ కాలం గడిపానన్న భట్టి.. వారి స్టూడియోలో అనేక ప్రయోగాత్మక పాటలు పాడారని చెప్పారు. చివరి రోజుల్లో గద్దర్ రికార్డింగ్ స్టూడియోలో ఎక్కువ రోజులు గడిపారని తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమలోని అన్ని విభాగాలకు అవార్డులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కేవలం తెలుగు ఇండస్ట్రీకే కాకుండా దేశంలోని వివిధ భాషలకు కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు. ఆ మేరకు ప్రజా ప్రభుత్వం గొప్ప సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉండే వాతావరణ పరిస్థితులు, నిపుణులు, శాంతి భద్రతలు దేశంలోని మరే ఇతర నగరాల్లో లేవని చెప్పారు. మహానగరంలో ఉన్న సానుకూల వాతావరణాన్ని ఉపయోగించుకొని హైదరాబాద్ ను ప్రపంచ సినీ కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం బ్లూ ప్రింట్ తయారు చేసుకుని ముందుకు పోతుందని వివరించారు. సినిమాల ద్వారా సామాజిక సందేశం ఇవ్వడంతో పాటు ఆర్థిక వనరులు సమకూరే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలుగు సినిమా ఇండస్ట్రీ ఆస్కార్ వంటి ప్రపంచ స్థాయి అవార్డులను సాధించడం గర్వించదగిన అంశమన్నారు. ఆ అంశాలను పునాదిగా చేసుకుని హైదరాబాద్ ను ప్రపంచ సినీ కేంద్రంగా మార్చాలని ఆలోచనల తో ముందుకు పోతున్నామన్నారు. గద్దర్ ఫిలిం అవార్డుల కార్యక్రమాన్ని ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు మనస్ఫూర్తిగా తీసుకొని బాధ్యతాయుతంగా ముందుకు వెళ్తున్నారని అభినందించారు. సినీ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, సినీ రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేయాలని ఆలోచనలను సైతం దిల్ రాజు తమతో పంచుకుంటున్నారని భట్టి వివరించారు. జూరీ చైర్మన్ మణిశర్మ తెలియని వారు సినీ రంగంలో లేరన్నారు. బేధాలు లేకుండా, పారదర్శకంగా సినిమాలు చూడడంతో పాటు నిష్పక్షపాతంగా అవార్డుల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టాలనీ చైర్మన్ తో పాటు జూరీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డీసీ చైర్మన్ దిల్ రాజు, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మణిశర్మ, ఎఫ్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు పాల్గొన్నారు.

# మోసపోతే గోస పడుతాం : సబితా ఇంద్రారెడ్డి

**ముద్ర, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:**

ఒక్కసారి మోసపోయి రెండు సంవత్సరాలుగా గోసపడుతున్నాం ఈసారి మోసపోకండి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. వికారాబాద్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్, బి సీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# మూడు నెలల్లో సొంత పార్టీ

- **మహూర్తం కోసం ఎదురుచూస్తున్నాం**
- **12న జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ**
- **కావాలనే ఫోన్ ట్యాపింగ్ కేసు సాగదీత**
- **తెలంగాణ జాగృతి చీఫ్ కవిత**

**ముద్ర, తెలంగాణ బ్యూరో:**



మూడు నెలల్లో తన సొంత పార్టీ ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేస్తామని తెలంగాణ జాగృతి చీఫ్, మాజీ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. అందుకు మంచి ముహూర్తం కోసం చూస్తున్నామని చెప్పారు. పార్టీ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో బలీయశక్తిగా ఎదుగుతామని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ నెల 12న ఆర్టీసీ కళ్యాణ మండపంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు, తెలంగాణవాదులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆమె కోరారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను గౌరవించడం, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం ఈ సభ లక్ష్యమని పేర్కొన్నారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు చిన్న చేపలను పట్టుకుని పెద్ద చేపలను వదిలేస్తున్నారని విమర్శించారు. కావాలనే ఈ కేసును టీవీ సీరియల్‌లా సాగదీస్తున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాప్ చేయమని ఆదేశాలిచ్చిన పెద్ద చేపను వదిలేసి.. ప్రణీత్ రావు లాంటి చిన్న చేపను సిట్ అధికారులు పట్టుకున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ చరిత్రలో కేసీఆర్‌కు ఒక పుస్తకం ఉటుందని పేర్కొన్నారు. ఆయనను రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదన్నారు. 202526 బడ్జెట్‌లో బీసీ సంక్షేమ శాఖకు కేటాయింపులు పెరిగినప్పటికీ, జనాభా నిష్పత్తి ప్రకారం రూ.20 వేల కోట్ల హామీకి దూరంగా ఉందని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు అన్ని పార్టీల వ్యవహా రాన్ని గమనించాలని సూచించారు. మంచి చేసే నాయకుడికే ఓటు వేయాలని కోరారు. ప్రశ్నించే నాయకులు, సీపీఎం, స్వతంత్రులకు తమ మద్దతు ఇవ్వాలని వాదనలు వినిపిస్తున్నాయని తెలిపారు.

# హమ్మయ్యా.. పులిని పట్టేశారు..!

- **ముద్ర, తూర్పు గోదావరి :**

తూర్పు గోదావరి జిల్లా పెద్దపులి కథ సుఖాంతమైంది. పులిని పట్టుకునేందుకు పుణే బృందం రెస్క్యూ ఆపరేషన్ సక్సెస్ అయింది. మత్తు ఇంజెక్షన్ ఇచ్చి అధికారులు పెద్దపులిని పట్టుకున్నారు. దీంతో రైతులు, గ్రామస్తులు అంతా ఊపిరి పీల్చుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా కూర్మాపురంలో పాడుబడిన ఇంట్లో పులి గాండ్రింపులు వినిపిస్తున్నట్లు స్థానికులు గుర్తించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. అటవీశాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని పులిని బంధించేందుకు పూణే నుంచి వచ్చిన నిపుణులు, అటవీశాఖ సిబ్బంది ప్రయత్నాలు చేశారు. ఇందులో భాగంగా.. దానికి గన్ ద్వారా మత్తు ఇంజక్షన్ ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే.. ఆ సమయంలో పులి అక్కడ నుంచి సమీపంలోని పొలాల్లోకి వెళ్లిపోయింది. ఏ సమయంలో అయినా పులి బయటకు వచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. శుక్రవారం సాయంత్రం వరకూ రెక్కి నిర్వహించి సక్సెస్‌ఫుల్‌గా పులి పట్టుకున్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
07.02.2026 శనివారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**టాప్ 10 బిలియనీర్లు.. వారు తినే ఆహారం**

లారీ పేజ్ హెల్తీ ఈటింగ్‌పై ఎక్కువ దృష్టి పెడతాడు. సూపర్ ఫుడ్స్, న్యూట్రిషన్ రిచ్ డైట్ అతనికి ఇష్టం.

# పాలమూరు లో బిగ్ ఫైట్

- మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే మధ్య మాటల యుద్ధం
- అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కంటతడి
- శ్రీనివాస్ గౌడ్ యాక్షన్ కింగ్ అని అంటున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- శ్రీనివాస్ గౌడ్ హయాంలో పాలమూరు లో అభివృద్ధి ఎక్కడిది.. అంతా అరాచకమే అని అంటున్న యెన్నం
- తెలంగాణ ఉద్యమకారులను సైతం అక్రమ కేసు లతో జైలుకు పంపిన ఘనుడు శ్రీనివాస్ గౌడ్... ఎమ్మెల్యే యెన్నం
- ఈరోజు ముసలి కన్నీరు కారుస్తే నమ్మడానికి పాలమూరు ప్రజలు సిద్ధంగా లేరు
- ఈ మున్సిపల్ ఎన్నికల్లో శ్రీనివాస్ గౌడ్ మూట ముళ్లే సర్దుకోవాల్సిందే.

**ముద్ర, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి :**

పాలమూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ మినీ ట్యాంక్ బండ్ ను సందర్శించారు. ఈ సమయంలో తన హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు మాత్రమే ఉన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకా ట్యాంక్ బండ్ అభివృద్ధి ఎక్కడికక్కడ నిలిచిపోయాయని కంటతడి పెట్టుకున్నారు. ఆయన కంటతడి పెట్టారో లేదోకాని నిజానికి దూరంగా.. అబద్దానికి దగ్గర ఉండే ఓ పత్రిక కంటతడి వస్తే టవాల్ తో తుడుచ్చుకునే శ్రీనివాస్ గౌడ్ ఫోటోలను వైరల్ చేసింది. ఇదే కాకుండా బీఆర్ఎస్ సోషల్ మీడియా మరింత ప్రచారం చేసింది. తాను అధికారం లో ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి.. ప్రస్తుతం జరుగుతున్న చూస్తే బాధ కలుగుతున్నది శ్రీనివాస్ గౌడ్ అంటున్న మాటలకు కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి. ఏకంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి రంగంలోకి దిగి శ్రీనివాస్ గౌడ్ తీరును ఎండగట్టారు. మాజీ మంత్రీ... నీ రాజకీయ నాటకాలు ఎవరికి తెలియవు... ప్రజలను మభ్య పెట్టే రాజకీయ నాటకాలు పాలమూరు ప్రజలకు చాలా బాగా తెలుసని, ఇకనైనా అన్నీ మూసుకుని నిజాలు మాట్లాడం నేర్చుకో అని యెన్నం హితవు పలుకుతున్నారు. మినీ ట్యాంక్ బండ్ పై నిలబడి మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ చేసిన నాటకీయ ప్రదర్శనలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని... ఒకసారి ఎమ్మెల్యేగా, ఐదేళ్లపాటు మంత్రిగా పని చేసిన సమయంలో మహబూబ్‌నగర్ అభివృద్ధి కోసం ఏం చేశారో చెప్పాలని యెన్నం డిమాండ్ చేస్తున్నారు. పట్టణానికి విద్యాసంస్థలు, ఐఐటీ, ఇంజినీరింగ్ కళాశాలలు తీసుకురావాలని అప్పటి సీఎం కేసీఆర్ వద్ద ఒక్కసారి కూడా అడగని చరిత్ర నీదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై మాట్లాడని నీవు, వ్యక్తిగత కక్షలకు పాల్పడి ఇప్పుడు కన్నీళ్లు పెట్టుకోవడం రాజకీయ స్వార్థమేనని మండిపడ్డారు. నీవల్ల ఎన్ని కుటుంబాలు నష్టపోయాయో, ఎంతమంది ప్రజలు ఆవేదన చెందారో, ఉద్యమకారుల కుటుంబాలు సైతం నాడు ఎంత ఏడ్పించావో జిల్లా వాసులకు బాగా తెలుసన్నారు. మెయిన్ రోడ్డుపై కప్పుసాసర్, వాటర్, బొమ్మలు చూపించి అభివృద్ధి చేశామని చెప్పుకోవడం ప్రజలను అవమానించడమేనని యెన్నం అంటున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధి చూపిస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.2 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయడం చరిత్రలోనే పెద్ద ముందడుగన్నారు. గతంలో ఎక్కడా లేని విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు రూ.603కోట్లు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు శాశ్వత తాగునీటి సరఫరాకు రూ.220కోట్లు మంజూరు చేయించామని... ఈ అభివృద్ధి మాజీ మంత్రి కి కనపడం లేదన్నారు. మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టు కొని మాజీమంత్రి చేస్తున్న డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారని 'యెన్నం' అంటున్నారు. శ్రీనివాస్ గౌడ్ పదేళ్ల పాలనలో అభివృద్ధి జరగలేదని, అంతా అవినీతి, అరాచకం రాజ్యమేలిందని, ఆయన హయాంలో పాలమూరు ఎన్నడూ ప్రశాంతంగా లేదని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి. అరాచక పాలన నుంచి అభివృద్ధి పాలన వైపు పాలమూరు అడుగులేస్తున్నదని వారంటున్నారు. ఈ మున్సిపల్ ఎన్నికలు ఇరు పార్టీలకు రెఫరండంగా మారాయి. బీజేపీ కూడా ఎన్నికల ప్రచారం లో దూసుకెలుతోంది. రెండు రోజుల క్రితం ఆపార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ పాలమూరులో ఆ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. ఈ సమావేశనికి బీజేపీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చారు. వారు కూడా పాలమూరు మున్సిపల్ గడ్డ బీజేపీ జెండా ఎగురవేస్తామని ధీమాలో ఉన్నారు. ఎంపీ డీకే అరుణ మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తున్నారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లో 60డివిజన్లు ఉన్నాయి. ఇందులో మ్యాజిక్ ఫిగర్ 31 డివిజన్ లో విజయం సాధించాల్సి ఉంటుంది. 50 స్థానాలు గెలిచి సీఎం రేవంత్ రెడ్డికి గిఫ్ట్ గా ఇస్తానని ఇక్కడి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అంటున్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కూడా ఈ మున్సిపల్ కార్పొరేషన్ లో గులాబీ జెండా ఎగురవేస్తామనే ధీమాలో ఉన్నారు.


ఎన్నికల ప్రచారం లో శ్రీనివాస్ గౌడ్


ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్



ఎన్నికల ప్రచారం లో ఎంపీ డీకే అరుణ

## తిరుమల హిల్స్ పార్కు స్థలాన్ని కాపాడాలి

**ముద్ర, బండ్లగూడ :**

తిరుమల హిల్స్‌లోని ప్రభుత్వ పార్కు స్థలం అన్యాక్రాంతానికి గురికాకుండా కాపాడాలని మాణికొండ ప్రాంతంలోని అన్ని కాలనీల ఆర్‌డబ్ల్యూఏల సమాఖ్య అధ్యక్షుడు వంశీ కోరారు. తిరుమల హిల్స్ కాలనీలో ఉన్న 6,054 చదరపు గజాల ప్రభుత్వ స్థలంలో పార్కు అభివృద్ధితో పాటు మిగిలిన ప్రాంతానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలనే అంశంపై ఆయన, ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధులతో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిశారు. తిరుమల హిల్స్ అసోసియేషన్‌తో కలిసి ఇప్పటికే అన్యాక్రాంతానికి గురైన స్థలాల వివరాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి రంగనాథ్ సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన చర్యలు, సమన్వయం కోసం సీనియర్ అధికారి రాజశేఖర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో తిరుమల హిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి. అవినాష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి సుభాష్, గౌరవ సభ్యుడు రంగాచారి పాల్గొన్నారు.

## జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలోకే

- ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**ముద్ర, తాండూర్ :**



మున్సిపల్ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ చైర్మన్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని పాత తాండూర్, గాంధీచౌక్ స్ట్రీట్‌కార్నర్‌లో నిర్వహించిన ఎన్నికల సభల్లో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా మంత్రి శ్రీధర్‌బాబు, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. గత రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమ విజయానికి నిదర్శనమని అన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాండూర్‌కు మనోహర్‌రెడ్డి వంటి ఎమ్మెల్యే ఉండటం నియోజకవర్గ ప్రజల అదృష్టమని అన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గత రెండేళ్లలో తాండూరు మున్సిపల్ పరిధిలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. అన్ని వార్డుల్లో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ ధారాసింగ్ నాయక్, కాంగ్రెస్ కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలు గాలిమాటలే.. మోసపోవద్దు

- తాండూరులో రోహిత్‌రెడ్డి ప్రచారం

**ముద్ర, తాండూరు :**



కాంగ్రెస్ చెబుతున్న మాయమాటలకు ప్రజలు మోసపోవద్దని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఏడవ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఇర్షాద్‌కు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రార్థనల సందర్భంగా ఏడవ వార్డు పరిధిలోని దర్గా మసీదు, మదర్సాల వద్ద ముస్లిం సోదరులతో కలిసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఆ పార్టీ ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల వేళ ఇస్తున్న హామీలను చూసి కూడా ప్రజలు మోసపోవద్దని సూచించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజు గౌడ్, బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నరసింహులు మాట్లాడుతూ రోహిత్‌రెడ్డి నేతృత్వంలో తాండూర్ అభివృద్ధి పథంలో ముందుకెళ్లిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థి ఇర్షాద్, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నరసింహులు, మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్, పట్లోళ్ల గంగాధర్, శ్యామ్‌రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభ నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లు

- ఎస్పీ స్నేహ మెహ్రా

**ముద్ర, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభ నేపథ్యంలో దోమ మండల పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా తెలిపారు. సభకు భారీగా జనసమ్మర్ధం ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు తిమ్మాయపల్లి ఊట్పల్లి మీదుగా పరిగి వెళ్లే ప్రధాన రహదారిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమయంలో దోమ నుంచి పరిగి, గడిసింగపూర్ వైపు వెళ్లే ప్రయాణికులు బాస్పల్లి, బొంపల్లి మార్గాలను వినియోగించాలని సూచించారు. అత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, భద్రతా చర్యల భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. అలాగే పరిగి నుంచి దోమ వైపు వెళ్లే వాహనదారులు కూడా ఇదే ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని కోరారు.



## కాంగ్రెస్, బీఆర్ ఎస్ నేతల ఘర్షణతో మేడ్చల్‌లో ఉద్రిక్తత

- మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరుడిపై దాడి ఘటన

**ముద్ర ప్రతినిధి, మేడ్చల్ జిల్లా :**

మేడ్చల్ జిల్లాలో శుక్రవారం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య జరిగిన ఘర్షణ రాజకీయ ఉద్రిక్తతకు దారితీసింది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా లాల్‌గడి మలక్‌పేట ప్రాంతంలో బీఆర్ఎస్ నేతలు ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో కాంగ్రెస్ ప్రచార రథం అక్కడికి చేరింది. ప్రచార పాటల శబ్దాన్ని తగ్గించాలని బీఆర్ఎస్ నాయకులు కోరగా, ఇరుపక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ వాగ్వాదం క్రమంగా ఘర్షణకు దారితీసి, మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరుడు ఢిల్లీ పరమేశ్‌పై దాడి జరిగింది. ఈ ఘటనలో ఢిల్లీ పరమేశ్‌కు తలకు గాయాలు కావడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. దాడికి పాల్పడ్డారంటూ మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు బాధితుడితో కలిసి జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనతో జిల్లాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తనపై దాడి చేసేందుకే వజ్రేశ్ యాదవ్ అనుచరులతో అక్కడికి వచ్చారని ఆరోపించారు. మరోవైపు డీసీసీ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో డబ్బు బలంతో గెలవాలని మల్లారెడ్డి ప్రయత్నిస్తున్నాడని, ఈసారి అలాంటి రాజకీయాలకు తావివ్వబోమని వ్యాఖ్యానించారు.

## హైదరాబాద్ అభివృద్ధికి రెండేళ్లలో రూ.20 వేల కోట్లు

- ప్రపంచ అగ్ర నగరాలతో పోటీ పడుతున్న మహానగరం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**




గత రెండేళ్లలో హైదరాబాద్ నగరాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్లు కేటాయించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తికాగా, మరికొన్ని వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షోలో ఆయన మాట్లాడుతూ, జీహెచ్ఎంసీ పరిధిలో రూ.1,950.52 కోట్లు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పరిధిలో రూ.12,500 కోట్లు, హెచ్ఎండీఏ పరిధిలో రూ.4,365 కోట్లు కేటాయించినట్లు వివరించారు. పెట్టుబడులు, ప్రతిభ, జీవన నాణ్యత పరంగా హైదరాబాద్ దేశానికే కాదు ప్రపంచ అగ్ర నగరాలతో పోటీ పడుతోందన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న 27 మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని భట్టి పేర్కొన్నారు. ఈ విలీనంతో నగరమంతటా సమగ్ర ప్రణాళిక, ఏకరీతి పౌర సేవలు, ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం అమలవుతోందన్నారు. 'హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం' కింద రూ.7,032 కోట్లతో 45 ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు, 10 ప్రధాన రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో సమతుల్య అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పడమటి, ఉత్తర, తూర్పు, దక్షిణ కారిడార్లలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి భారీ పెట్టుబడులు వెచ్చిస్తున్నామని భట్టి వివరించారు. కేబీఆర్ పార్క్ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు రూ.1,090 కోట్లు, ఖాజాగూడ-ట్రిపుల్ ఐటీ ప్రాంతంలో మల్టీలెవల్ ఫ్లైఓవర్లకు రూ.837 కోట్లు, ఉత్తర హైదరాబాద్‌లో ప్రత్యామ్నాయ రహదారి నెట్‌వర్క్‌లకు రూ.960 కోట్లు, తూర్పు హైదరాబాద్‌లో ఫ్లైఓవర్లకు రూ.416 కోట్లు, దక్షిణ భాగంలో రోడ్డు విస్తరణలకు రూ.863 కోట్లు కేటాయించామని తెలిపారు. ఈ పెట్టుబడులు ప్రయాణ సమయాన్ని తగ్గించడంతో పాటు ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నాయన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్2047 కింద 'క్యూర్, ప్యూర్, రేర్' వ్యూహంతో సమగ్ర పట్టణాభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని భట్టి చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ప్రజాసంస్థలపై విశ్వాసాన్ని పునర్నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత నివసించదగిన, పెట్టుబడులకు అనుకూలమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యకు కొత్త దిశ

- పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం
- జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని

**ముద్ర, వనపర్తి :**

వనపర్తి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులతో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని తెలిపారు. కలెక్టర్ ఆదర్శ సురభి సహకారంతో ఎస్ఎస్‌సీ ఫలితాల్లో మెరుగైన విజయాలు సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లాలో సుమారు 6,500 మంది పదో తరగతి విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం స్పెషల్ క్లాస్‌లు నిర్వహిస్తూ, బ్యాక్‌లాగ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. నిరంతర మానిటరింగ్, వారంవారీ పరీక్షలు, మోడల్ ప్రశ్నపత్రాలతో ప్రాక్టీస్, ఫలితాల విశ్లేషణ ద్వారా విద్యార్థుల్లో పరీక్షలపై భయం తొలగించే ప్రయత్నం చేస్తున్నామని డీఈఓ వివరించారు. ఉపాధ్యాయుల నిబద్ధతే ఈ కార్యక్రమానికి ప్రాణమని, అనేక మంది ఉపాధ్యాయులు సెలవు దినాల్లోనూ స్వచ్ఛందంగా రివిజన్ క్లాస్‌లు, వ్యక్తిగత కోచింగ్ అందించడం అభినందనీయమని అన్నారు. డీఈఓ స్వయంగా ఫీల్డ్‌లోకి దిగుతూ పాఠశాలల ఆకస్మిక తనిఖీలు, ఉపాధ్యాయులు-విద్యార్థులతో ప్రత్యక్ష సమావేశాలు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ చర్యల ఫలితంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని, హాజరు శాతం మెరుగుపడిందని డీఈఓ తెలిపారు. ప్రీ-ఫైనల్, మోడల్ పరీక్షల్లోనే పాస్ శాతం గణనీయంగా పెరిగిందని, టాపర్లు ప్రభుత్వ పాఠశాలల నుంచే రావడం గర్వకారణమన్నారు. సరైన నాయకత్వం, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషి కలిస్తే ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించగలవని వనపర్తి జిల్లా నిరూపిస్తోందన్నారు.




## సైబరాబాద్‌లో కట్టుదిట్టమైన విజిబుల్ పోలీసింగ్

- అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా, వాహనాల విస్తృత తనిఖీలు

**ముద్ర, శేరిలింగంపల్లి :**



అనుమానాస్పద కదలికలను అడ్డుకునే లక్ష్యంతో సైబరాబాద్ పోలీసులు క్షేత్రస్థాయిలో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత విస్తృతం చేశారు. నగరవ్యాప్తంగా చేపట్టిన ఈ చర్యలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ప్రజల భద్రతకు భంగం కలగకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తూ అప్రమత్తంగా గస్తీ కొనసాగిస్తున్నారు. కేపీహెచ్‌బీ, బాచుపల్లి, బాలానగర్, నార్సింగి, కూకట్‌పల్లి తదితర పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. కేపీహెచ్‌బీ స్టేషన్ పరిధిలోని నెక్సస్ మాల్ వద్ద ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా, బాచుపల్లి స్టేషన్ పరిధిలో హిల్ కౌంటీ ప్రాంతంలో ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ నేతృత్వంలో విస్తృత చెకింగ్ చేపట్టారు. అలాగే బాలానగర్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు సిబ్బందితో కలిసి నర్సాపూర్ క్రాస్‌రోడ్స్ వద్ద ప్రత్యేక విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి వాహనాల పత్రాలు పరిశీలించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ విధమైన విజిబుల్ పోలీసింగ్ నిరంతరం కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
07.02.2026 శనివారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**టాప్ 10 బిలియనీర్లు.. వారు తినే ఆహారం**

సెర్గీ బ్రిన్
ఫాస్టింగ్, లైట్ మీల్స్‌ను ఫాలో అవుతాడు.
షుగర్, జంక్ ఫుడ్‌ను ఎక్కువగా దూరం పెడతాడు.






# ఒక్కడే సరిపోతాడు..

- **అండర్-19 వరల్డ్ కప్ ఫైనల్లో చరిత్ర రాసిన వైభవ్ సూర్య వంశీ!**

ముద్ర,స్పోర్ట్స్ డెస్క్ :

యువ భారత జట్టులో నిప్పురవ్వలాగా వెలిగిపోతున్నాడు వైభవ్ సూర్య వంశీ. తనకు మాత్రమే సాధ్యమైన ఆటతీరుతో ఆకట్టుకుంటున్నాడు. అండర్ 19 వరల్డ్ కప్ లో సంచలనాలు సృష్టిస్తున్నాడు. ఇంగ్లాండ్ జట్టుతో జరుగుతున్న అండర్ 19 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. సెమీ ఫైనల్ మ్యాచ్లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు పై అంత గొప్పగా ఆడని వైభవ్ సూర్య వంశీ.. ఫైనల్ మ్యాచ్లో మాత్రం దుమ్మురేపాడు.

వైభవ్ సూర్య వంశీ ఫైనల్ మ్యాచ్లో చరిత్ర సృష్టించాడు.. తద్వారా అండర్ 19 ప్రపంచకప్ టోర్నమెంట్లో ఒకే ఒక్క ఆటగాడిగా నిలిచాడు. ఏ ఆటగాడు కూడా అందుకోలేని రికార్డును సృష్టించాడు. ఐపీఎల్, యూత్ వన్డేలలో అత్యంత చిన్న వయసులో వేగవంతమైన సెంచరీలు చేసిన వైభవ్.. ప్రస్తుతం అండర్ 19 వరల్డ్ కప్ టోర్నీలో పరుగుల వరద పారించాడు. ఈ టోర్నీ ప్రారంభించి దుమ్ము దుమారం మాదిరిగా ఇన్నింగ్స్ లు ఆడుతున్న అతడు.. ఫైనల్ మ్యాచ్లో కూడా అదే జోరు కొనసాగించాడు.

ఇంగ్లాండ్ జట్టుతో జరుగుతున్న ఫైనల్ మ్యాచ్లో ఓపెనర్ ఆరోన్ జార్జ్(9) అంతేగా ఆకట్టుకోలేకపోయినప్పటికీ.. వైభవ్ సూర్య వంశీ తన స్థాయిని మరోసారి ప్రదర్శించాడు. మొదట్లో నిదానంగా ఆడిన అతడు.. ఆ తర్వాత జూలు విదిల్చిన సింహం మాదిరిగా రెచ్చిపోయాడు. 32 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన అతడు.. 55 బంతుల్లో సెంచరీ చేశాడు. 15 ఫోర్లు, 15 సిక్సర్లతో 80 బంతుల్లో 175 పరుగులు చేశాడు. తొలి వికెట్ 20 పరుగుల వద్ద కోల్పోయిన ఇండియా.. రెండో వికెట్ కు ఏకంగా 142 భాగస్వామ్యం నమోదు చేసిందంటే.. వైభవ్ ఏ స్థాయిలో బ్యాటింగ్ చేశాడో అర్థం చేసుకోవచ్చు. ఆయుష్ (53) హాఫ్ సెంచరీ చేశాడు. అయితే అతడు ఆడిన తర్వాత త్రివేదితో కలిసి వైభవ్ సూర్య వంశీ మూడో వికెట్ కు 89 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశాడు. ఈ దశలో వైభవ్ సూర్య వంశీ ఔట్ అయ్యాడు. అతడు అవుట్ అయ్యే నాటికి టీమ్ ఇండియా స్కోర్ 251 పరుగులు. లమ్స్ డన్ బౌలింగ్లో అవుట్ అవ్వకుండా ఉండి ఉంటే సూర్య వంశీ ఏకంగా డబుల్ సెంచరీ చేసేవాడు.

అండర్ 19 వరల్డ్ కప్ లో హైయెస్ట్ సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా వైభవ్ సూర్య వంశీ కొనసాగుతున్నాడు. అండర్ 19 వరల్డ్ కప్ లో 20 సిక్సర్లు కొట్టి వైభవ్ సూర్య వంశీ నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నాడు. సూర్య వంశీ తర్వాత 2022లో డోనాల్డ్ బ్రెవిస్ 18, 2016, 2018లో అలెన్ 18, బర్న్ హామ్ 2008లో 14, నికోలస్ పూరన్ 2014లో 14 సిక్సర్లు కొట్టారు.

# పొట్టి కప్‌పై భారత్ చూపు

- **2007 నుంచి 2024 వరకూ టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ప్రయాణం**




ముద్ర,స్పోర్ట్స్ డెస్క్ :

టీ20 ప్రపంచకప్ 2026కు రంగం సిద్ధమైంది. ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యంతో ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. ఇది పదో ఎడిషన్ కాగా, ఈసారి 20 జట్లు బరిలోకి దిగుతున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా భారత్ మరోసారి కప్‌పై కన్నేసింది. వరుసగా రెండోసారి టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించాలన్న లక్ష్యంతో టీమ్‌ఇండియా బరిలోకి దిగుతోంది. ఈ నేపథ్యంలో 2007 నుంచి 2024 వరకూ టీ20 ప్రపంచకప్‌ల్లో భారత్ ప్రదర్శనపై ఓసారి వెనక్కి తిరిగి చూద్దాం.

టీ20 ప్రపంచకప్ చరిత్రలో తొలి విజేతగా భారత్ నిలిచింది. 2007లో పెద్దగా అనుభవం లేని ఆటగాళ్లతో కూడిన జట్టును మహేంద్రసింగ్ ధోనీ సమర్థంగా నడిపించారు. ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను ఓడించి భారత్ తొలి టైటిల్‌ను అందుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా 2009లో బరిలోకి దిగిన భారత్ మాత్రం నిరాశపరిచింది. సూపర్8 దశలో వెస్టిండీస్, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా చేతిలో ఓడి సెమీ ఫైనల్‌కు కూడా చేరలేకపోయింది.

2010లో వెస్టిండీస్ వేదికగా జరిగిన టోర్నీలోనూ పరిస్థితి మారలేదు. ఆస్ట్రేలియా, వెస్టిండీస్, శ్రీలంకతో జరిగిన సూపర్8 మ్యాచ్‌ల్లో ఓటములతో భారత్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. 2012 ప్రపంచకప్‌లో పాకిస్థాన్, సౌతాఫ్రికాపై విజయాలు సాధించినప్పటికీ నెట్ రన్‌రేట్ దెబ్బతీయడంతో సెమీస్‌కు అర్హత కోల్పోయింది. 2014 ఎడిషన్‌లో భారత్ జోరు చూపింది. అజేయంగా ఫైనల్‌కు చేరినా, టైటిల్ పోరులో శ్రీలంక చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. 2016లో స్వదేశంలో జరిగిన ప్రపంచకప్‌లో భారత్ పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియాలను ఓడించి సెమీస్‌కు చేరింది. అయితే సెమీ ఫైనల్‌లో వెస్టిండీస్ చేతిలో పరాజయం ఎదురైంది.

ఐదేళ్ల తర్వాత 2021లో జరిగిన టోర్నీ భారత్‌కు చేదు జ్ఞాపకంగా మిగిలింది. విరాట్ కోహ్లీ నాయకత్వంలో బరిలోకి దిగిన జట్టు సూపర్12 దశలోనే ఇంటిముఖం పట్టింది. 2022లో రోహిత్ శర్మ సారథ్యంలో భారత్ మళ్లీ సెమీస్‌కు చేరింది. సూపర్12లో ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు గెలిచినప్పటికీ, సెమీ ఫైనల్‌లో ఇంగ్లాండ్ చేతిలో 10 వికెట్ల తేడాతో ఓడిపోయింది.

2024లో మాత్రం టీమ్‌ఇండియా అసాధారణ ప్రదర్శన చేసింది. ఒక్క మ్యాచ్‌లోనూ ఓడిపోకుండా ఛాంపియన్‌గా నిలిచింది. సెమీ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను, ఫైనల్‌లో సౌతాఫ్రికాను ఓడించి రెండో టైటిల్‌ను కైవసం చేసుకుంది. టోర్నీ చరిత్రలో అజేయంగా విజేతగా నిలిచిన తొలి జట్టుగా భారత్ రికార్డు సృష్టించింది. ఇప్పుడీ నేపథ్యంతో 2026 పొట్టి కప్‌లో భారత్ మరోసారి చరిత్ర తిరగరాస్తుందా అన్నది క్రికెట్ అభిమానుల్లో ఆసక్తిని రేపుతోంది.




# నేటి నుంచే టీ20 వరల్డ్ కప్ సమరం..

- **ఆతిథ్యమిస్తున్న భారత్-శ్రీలంక**
- **బరిలోకి దిగుతున్న 20 దేశాల జట్లు**
- **తొలి రోజు 3 మ్యాచ్లు**
- **పాకిస్తాన్తో ఢీకొట్టనున్న నెదర్లాండ్స్**
- **విండీస్ స్కాట్లాండ్ మ్యాచ్**
- **అమెరికాతో టీమిండియా ఢీ**

ముద్ర,స్పోర్ట్స్ డెస్క్ :

టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ ప్రారంభానికి మరి కొన్ని గంటల సమయం మాత్రమే ఉన్నది. నేటి నుంచే ఈ మెగా టోర్నమెంట్ ప్రారంభం కానుంది. శనివారం నుంచి మార్చి 8వ తేదీ వరకు ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ జరగనుంది. ప్రతిరోజు మూడు మ్యాచ్ ల చొప్పున టోర్నమెంట్ నిర్వహిస్తుంది ICC. టీమిండియా తన తొలి మ్యాచ్ రేపు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాతో తలపడనుంది. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.

ఈ టోర్నమెంట్లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. ఒక్కో గ్రూపులో ఐదు జట్ల చొప్పున మొత్తం నాలుగు గ్రూపులుగా విభజించారు. గ్రూపు Aలో ఇండియా, పాకిస్తాన్, నెదర్లాండ్స్, నమీబియా ,USA జట్లు ఉన్నాయి. ఈ మేరకు ఇండియా వర్సెస్ USA జట్ల మధ్య తొలి మ్యాచ్ రేపు జరుగుతుంది. రేపు టోర్నమెంట్ ప్రారంభం కాగానే పాకిస్తాన్ వర్సెస్ నెదర్లాండ్స్ మధ్య కొలంబో వేదికగా ఉదయం 11 గంటలకు మ్యాచ్ ఉంటుంది. ఆ తర్వాత వెస్టిండీస్ వర్సెస్ స్కాట్లాండ్ మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా మధ్యాహ్నం మూడు గంటలకు మరో మ్యాచ్ నిర్వహిస్తారు. ఇక సాయంత్రం ఇండియా వర్సెస్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా మధ్య ముంబైలోని వాంఖడే వేదికగా చివరి మ్యాచ్ ఉంటుంది. ఇలా ప్రతిరోజు మూడు మ్యాచ్ లు నిర్వహిస్తారు.

# ఆర్సీబీ మహిళల విజయం.. విరాట్ కోహ్లీ ఆనందం

- **WPL కిరీటంతో బెంగళూరు పతాకం మరోసారి అగ్రస్థానంలో**

ముద్ర,స్పోర్ట్స్ డెస్క్ :



డబ్ల్యూపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళల జట్టు ఛాంపియన్‌గా నిలవడంతో విరాట్ కోహ్లీ స్పందించాడు. ఆర్సీబీ మహిళల జట్టు సాధించిన ఘన విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపాడు. రెండోసారి కిరీటం సాధించి ఆర్సీబీ పతాకాన్ని అగ్రస్థానంలో నిలిపిన జట్టును చూసి గర్వంగా ఉందని పేర్కొన్నాడు. కెప్టెన్ స్మృతి మంధాన ప్రదర్శన ప్రత్యేకమని ప్రశంసించాడు.

ఇన్‌స్టాగ్రామ్‌లో ఆర్సీబీ ట్రోఫీ ఫొటోను షేర్ చేసిన విరాట్, ఈ విజయం పూర్తిగా జట్టు అర్హతతో సాధించిందని పేర్కొన్నాడు. ఈ క్షణాలను ఆస్వాదించాలని కోరాడు. మహిళల జట్టు విజయం తర్వాత విరాట్ పోస్ట్‌పై అభిమానులు స్పందించారు. ఐపీఎల్‌లోనూ ఇదే జోరు కొనసాగాలని కామెంట్లు చేశారు.

ఆర్సీబీ విజయం క్రికెట్ వర్గాల్లోనూ స్పందన రేపింది. అనుష్క శర్మ ఆర్సీబీ మహిళలు మరోసారి చరిత్రను పునరావృతం చేశారని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ స్మృతి మంధాన నాయకత్వాన్ని కొనియాడారు. పెద్ద వేదికపై జట్టు చూపిన ధైర్యమే ఈ విజయానికి కారణమని అభిప్రాయపడ్డారు. కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి మహిళల క్రికెట్‌లో ఆర్సీబీ అరుదైన ఘనత సాధించిందని పేర్కొన్నారు. మాజీ క్రికెటర్ దినేశ్ కార్తిక్ టోర్నీ ఆసాంతం బెంగళూరు జట్టు నిలకడగా ఆడిందని వ్యాఖ్యానించాడు.

ఫైనల్ మ్యాచ్‌లో స్మృతి మంధాన కీలక పాత్ర పోషించింది. 41 బంతుల్లో 87 పరుగులు చేసి జట్టును విజయానికి చేరువ చేసింది. అనారోగ్యంతోనే ఈ మ్యాచ్‌కు దిగినట్లు ఆర్సీబీ కోచ్ మలోలన్ రంగరాజన్ వెల్లడించారు. మ్యాచ్‌కు ముందు తీవ్ర జ్వరంతో బాధపడినప్పటికీ, జట్టు కోసం ఆడేందుకు ఆమె వెనుకాడలేదని తెలిపారు. అవసరమైన వేళ దూకుడుగా ఆడుతూ, సరైన టైమింగ్‌తో బ్యాటింగ్ చేయడం ఆమె ప్రత్యేకత అని వివరించారు.

వడోదర వేదికగా జరిగిన ఫైనల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 204 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ 19.4 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. మంధానతో పాటు జార్జియా వోల్ 79 పరుగులతో రాణించింది. ఈ ఇన్నింగ్స్‌కు మంధానకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. రెండోసారి డబ్ల్యూపీఎల్ కిరీటాన్ని అందుకున్న ఆర్సీబీ మహిళల జట్టు చరిత్రలో మరో బలమైన ముద్ర వేసింది.

## టీ20 వరల్డ్‌కప్ ముందు భారత్‌కు షాక్...

- **గాయంతో టోర్నీకి దూరమైన హర్షిత్ రాణా?**

ముద్ర,స్పోర్ట్స్ డెస్క్ :

టీ20 ప్రపంచకప్ 2026 ఆరంభానికి ముందే భారత జట్టుకు అనుకోని ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. యువ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా మోకాలి గాయం కారణంగా ఈ మెగా టోర్నీ నుంచి తప్పుకునే పరిస్థితి ఎదురయ్యిందన్న వార్తలు వినిపిస్తున్నాయి.

ఫిబ్రవరి 5న దక్షిణాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ సమయంలో హర్షిత్‌కు మోకాలి గాయం అయినట్లు సమాచారం. ఒక్కసారిగా తీవ్రమైన నొప్పితో అతడు ఆటను కొనసాగించలేకపోయాడు. వెంటనే ఫిజియో చికిత్స అందించినప్పటికీ పరిస్థితిలో మెరుగుదల లేకపోవడంతో, హర్షిత్ మైదానం విడిచిపెట్టాల్సి వచ్చింది.అనంతరం అతడిని ఆస్పత్రికి తరలించి స్కాన్లు నిర్వహించగా, గాయం తీవ్రత ఎక్కువగానే ఉన్నట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలుస్తోంది. ఈ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి రెండు నుంచి మూడు వారాల సమయం పడే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హర్షిత్ రాణా టీ20 వరల్డ్‌కప్‌కు అందుబాటులో ఉండటం కష్టమేనని అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

ఇప్పటికే కెప్టెన్ల మీట్ సందర్భంగా భారత సారథి సూర్యకుమార్ యాదవ్ కూడా హర్షిత్ ఫిట్‌నెస్‌పై అనుమానం వ్యక్తం చేశాడు. త్వరలోనే ఈ అంశంపై బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. టీమిండియా తన తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న వాంఖడే స్టేడియంలో అమెరికాతో ఆడనుంది. ఒకవేళ హర్షిత్ రాణా టోర్నీ నుంచి తప్పుకుంటే, అతడి స్థానంలో ప్రసిద్ధ్ కృష్ణను జట్టులోకి తీసుకునే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు సూచిస్తున్నాయి.



# భారత్–పాక్ మ్యాచ్‌పై సస్పెన్స్

- **బాయ్‌కాట్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలంటూ పాక్‌కు శ్రీలంక బోర్డు లేఖ**

ముద్ర,స్పోర్ట్స్ డెస్క్ :

టీ20 వరల్డ్‌కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడబోమంటూ పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించడంతో క్రికెట్ వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ అంశంపై పాక్ తన వైఖరిని స్పష్టం చేసినప్పటికీ, ఐసీసీ నుంచి అధికారిక ప్రకటన రాకపోవడంతో అనిశ్చితి కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో శ్రీలంక క్రికెట్ బోర్డు స్పందించింది. భారత్‌తో మ్యాచ్ బాయ్‌కాట్ నిర్ణయాన్ని మరోసారి ఆలోచించాలని కోరుతూ పాకిస్థాన్‌కు లేఖ రాసినట్లు సమాచారం.

ఈ టోర్నీకి సంయుక్త ఆతిథ్యం ఇస్తున్న శ్రీలంక, భారత్-పాక్ మ్యాచ్‌కు అపారమైన ఆదరణ ఉందని లేఖలో ప్రస్తావించింది. ఇప్పటికే ఆ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లు పూర్తిగా అమ్ముడయ్యాయని పేర్కొంది. ఈ మ్యాచ్ టోర్నీలోనే అత్యధిక ఆదాయం తెచ్చిపెట్టే పోరాటంగా ఉందని, పాకిస్థాన్ ఆడకపోతే క్రికెట్ బోర్డులకు భారీ ఆర్థిక నష్టం తప్పదని స్పష్టం చేసింది. పర్యాటక ఆదాయం తగ్గడం వంటి ప్రతికూల ప్రభావాలు కూడా ఎదురయ్యే అవకాశముందని తెలిపింది. ఈ నష్టం కేవలం శ్రీలంకకే పరిమితం కాదని, ఇతర వాటాదారులపై కూడా ప్రభావం చూపుతుందని లేఖలో పేర్కొంది.

గతంలో పాకిస్థాన్‌కు శ్రీలంక క్రికెట్ ఇచ్చిన సహకారాన్ని కూడా ఎస్ఎల్‌సీ గుర్తు చేసింది. భద్రతా కారణాలతో పాకిస్థాన్‌లో పర్యటించేందుకు ఇతర జట్లు వెనకడుగు వేసిన సందర్భాల్లోనూ తమ జట్టు అక్కడికి వెళ్లి మ్యాచ్‌లు ఆడిందని వివరించింది. ఆ నిర్ణయాలు క్రీడాస్ఫూర్తి, పరస్పర గౌరవ భావంతో తీసుకున్నవని తెలిపింది. ఇప్పుడు పాకిస్థాన్ నుంచి కూడా అదే తరహా స్పందన ఆశిస్తున్నట్లు లేఖలో పేర్కొంది. తమ దేశంలో జరిగే అన్ని మ్యాచ్‌లకు పటిష్టమైన భద్రత ఉంటుందని శ్రీలంక బోర్డు స్పష్టం చేసింది.

ఈ వ్యవహారంపై భారత జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా స్పందించారు. షెడ్యూల్ ప్రకారం భారత జట్టు ముందుకు వెళ్తుందని తెలిపారు. పాకిస్థాన్ ఆడకపోయినా, భారత్ మాత్రం నిర్ణీత సమయానికి కొలంబోకు చేరుకుంటుందని చెప్పారు. మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లు, హోటల్ బుకింగ్‌లు ఇప్పటికే పూర్తయ్యాయని కెప్టెన్ల సమావేశంలో వెల్లడించినట్లు సమాచారం.

ఐసీసీ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా భారత్-పాకిస్థాన్ గ్రూప్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే భారత్‌తో మాత్రమే మ్యాచ్ ఆడబోమని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. మిగతా జట్లతో మాత్రం షెడ్యూల్ ప్రకారమే ఆడతామని పాక్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి కారణాన్ని వెల్లడించకపోవడంపై ఐసీసీ అసంతృప్తి వ్యక్తం చేసింది. మెగా టోర్నీలో ఎంపిక చేసుకుని మ్యాచ్‌లను బహిష్కరించడం సరికాదని పాక్‌కు స్పష్టం చేసింది. అన్ని బోర్డుల ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని ఐసీసీ సూచించింది.




**గ్రూప్ దశలో భారత్ మ్యాచ్‌లు**

ఫిబ్రవరి 7: యూఎస్ఏ
ఫిబ్రవరి 12: నమీబియా
ఫిబ్రవరి 15: పాకిస్థాన్
ఫిబ్రవరి 18: నెదర్లాండ్స్

**టీ20 వరల్డ్‌కప్‌కు భారత జట్టు**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజు శాంసన్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్య, రింకు సింగ్, శివమ్ దూబే, అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
07.02.2026 శనివారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews





## ప్రేమికుల రోజున ‘సీతా పయనం’..

యాక్షన్ కింగ్ అర్జున్ స్వీయ దర్శకత్వంలో రూపొందించిన విభిన్న కథా చిత్రం ‘సీతా పయనం’ విడుదలకు సిద్ధమవుతోంది. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై తెరకెక్కిన ఈ సినిమా ద్వారా అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ కథానాయికగా వెండితెరకు పరిచయం అవుతుండటం ప్రత్యేకతగా నిలుస్తోంది. నిరంజన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ వంటి అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రలు పోషించారు. అర్జున్ స్వయంగా ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనుండగా, ఆయన మేనల్లుడు ధ్రువ సర్జా అతిథి పాత్రలో మెరవనున్నారు. ప్రేమికుల రోజును లక్ష్యంగా పెట్టుకుని ఫిబ్రవరి 14న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు సెన్సార్ ప్రక్రియ పూర్తికాగా, సినిమా చుట్టూ మంచి బజ్ నెలకొంది. విడుదలైన పాటలు, ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతూ, అంచనాలను మరింత ఎగబాకేలా చేశాయి. ఫ్యామిలీ ఆడియన్స్‌కు నచ్చే భావోద్వేగాలతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలను సమతుల్యంగా మేళవించి ఈ చిత్రాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సాంకేతికంగా కూడా ‘సీతా పయనం’ హై స్టాండర్డ్స్‌తో తెరకెక్కింది. జి. బాలమురుగన్ సినిమాటోగ్రఫీ అందించగా, సాయి మాధవ్ బుర్రా రచించిన డైలాగ్స్ సినిమాకు బలం చేకూర్చాయి. యాక్షన్ కింగ్ మార్క్‌కు తగ్గట్టుగా స్టంట్ సన్నివేశాలను కిక్ యాస్ కాళీ రూపొందించగా, అవి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. వినూత్న ప్రచార వ్యూహాలతో ముందుకెళ్తున్న మేకర్స్ త్వరలో థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 14న ఐదు భాషల్లో విడుదల కానున్న ‘సీతా పయనం’ ప్రేక్షకులను ఎంతవరకు మెప్పిస్తుందో చూడాలి.

## నభా నటేష్ బ్లూ లుక్‌లో “బ్లూ డ్రీమ్స్”తో సోషల్ మీడియాలో వైరల్



నభా నటేష్ తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్టుతో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. నీలి వర్ణంలో మెరిసే ఫోటోలకు “బ్లూ డ్రీమ్స్” అనే క్యాప్షన్ పెట్టగా, ఆ లుక్‌కు డ్రీమీతో పాటు క్లాసిక్ ఫీల్ వచ్చింది. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.సోషల్ మీడియాలో హవా కొనసాగుతుండగానే, నభా నటేష్ పాన్ ఇండియా చిత్రం ‘నాగబంధం’తో కూడా వార్తల్లో నిలుస్తోంది. ఈ చిత్రంలో ఆమె ‘పార్వతి’ పాత్రలో కనిపించనుంది. సంప్రదాయ చీరలో విడుదలైన ఆమె ఫస్ట్ లుక్ దైవికత, మిస్టరీని ప్రతిబింబిస్తూ ఆసక్తిని పెంచింది. పురాణాలు, దాగి ఉన్న రహస్యాల నేపథ్యంతో తెరకెక్కుతున్న ‘నాగబంధం’ టీజర్ ఫిబ్రవరి 15న మహాశివరాత్రి సందర్భంగా విడుదల కానుంది. అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం 2026లో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది

## యష్ ‘టాక్సిక్’కు భారీ డీల్

### తెలుగు రాష్ట్రాల హక్కులు దిల్ రాజు చేతికి



కన్నడ స్టార్ హీరో యష్ కథానాయకుడిగా నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రం ‘టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్’ తెలుగు రాష్ట్రాల్లో భారీ చర్చకు దారి తీసింది. ఈ సినిమా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ థియేట్రికల్ పంపిణీ హక్కులు టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అధినేత దిల్ రాజు సొంతం చేసుకున్నట్లు సమాచారం. ఇందుకోసం సుమారు రూ.120 కోట్ల మేర భారీ మొత్తాన్ని వెచ్చించినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఒక డబ్బింగ్ చిత్రానికి ఈ స్థాయి డీల్ కుదరడం ఇదే తొలిసారిగా భావిస్తున్నారు. ‘టాక్సిక్’ మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. అయితే అదే రోజున బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ నటించిన భారీ బడ్జెట్ చిత్రం ‘ధురంధర్ 2’ కూడా థియేటర్లలోకి రానుండటంతో బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ తప్పదన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ క్లాష్ ప్రభావంతోనే అడివి శేష్ నటించిన ‘డెకాయిట్’ చిత్రం తన విడుదల తేదీని మార్చి 19 నుంచి ఏప్రిల్ 10కి మార్చుకున్నట్లు సమాచారం. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రూపొందుతున్న ‘టాక్సిక్’ పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ‘ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్‌అప్స్’ అనే ప్రత్యేక ట్యాగ్‌లైన్‌తో రూపొందుతున్న ఈ సినిమాకు కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నాయి. యష్ నటిస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టిస్తుందనే అంచనాలు బలంగా ఉన్నాయి.



## ఇదీ మెగా–నందమూరి అనుబంధం

### రామ్ చరణ్ దంపతులకు బాలయ్య ప్రత్యేక శుభాకాంక్షలు

సినీ అభిమానుల మధ్య ఎంత పోటీ, వాగ్వాదాలు ఉన్నప్పటికీ టాలీవుడ్‌లోని మెగా ఫ్యామిలీ, నందమూరి కుటుంబాల మధ్య ఉన్న అనుబంధం మాత్రం ఎప్పటికీ ప్రత్యేకంగానే నిలుస్తోంది. చిరంజీవి - నందమూరి బాలకృష్ణ మధ్య ఉన్న స్నేహం ఎన్నో సందర్భాల్లో బయటపడుతూనే ఉంది. తాజాగా రామ్ చరణ్ - ఉపాసన దంపతులకు కవల పిల్లలు జన్మించడంతో ఈ రెండు కుటుంబాల మధ్య సాన్నిహిత్యం మరోసారి చర్చనీయాంశంగా మారింది.ఇటీవల రామ్ చరణ్, ఉపాసన దంపతులకు ఒక బాబు, ఒక పాప జన్మించిన విషయం తెలిసిందే. చిరంజీవి ఎప్పటినుంచో మనవడిని చూడాలని కోరుకుంటుండగా, ఈసారి కవల పిల్లలు రావడంతో మెగా కుటుంబంలో ఆనందం రెట్టింపైంది. ఈ శుభవార్త తెలుసుకున్న నందమూరి బాలకృష్ణ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలి



యజేసినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. రామ్ చరణ్ దంపతులకు బాలకృష్ణ తరఫున అందమైన పూల బొకే, శ్రీ వెంకటేశ్వరస్వామి ఫోటో, తిరుమల ప్రసాదంతో పాటు పిల్లల కోసం బొమ్మలు, గిఫ్ట్ హ్యాంపర్లు పంపినట్లు సమాచారం. మెగా కుటుంబంలో శుభకార్యాలు జరిగిన ప్రతిసారి బాలయ్య నుంచి బహుమతులు చేరడం కొత్త కాదని పరిశ్రమలో టాక్. ఇండస్ట్రీలో ఒక సెంటిమెంట్ కూడా ఉంది. శుభకార్యాల ముందు నందమూరి బాలకృష్ణ నుంచి ఆశీర్వాదాలు లేదా బహుమతులు అందితే అది మంచి సూచికగా భావిస్తారని పలువురు చెబుతుంటారు. అందుకే తనకు ఆప్తులైన వారికి బాలయ్య స్వయంగా గుర్తుంచుకుని శుభాకాంక్షలు

## యువ నటి అవ్నీత్ కౌర్ లేటెస్ట్ ఫోటోషూట్‌లో గ్లామర్ & స్టైల్

యువ నటి అవ్నీత్ కౌర్ మరోసారి తన స్టైల్, గ్లామర్‌తో అభిమానులను ఆకట్టుకుంది. సముద్రతీరాన్ని నేపథ్యంగా చేసుకుని చేసిన తాజా ఫోటోషూట్‌లో ఆమె కాన్ఫిడెన్స్, చార్మ్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. సింపుల్ కానీ ట్రెండీ ఔట్‌ఫిట్, తక్కువ ఆభరణాలు, న్యాచురల్ మేకప్‌తో అవ్నీత్ మోడ్రన్ ఎలిగెన్స్‌ను ప్రతిబింబించింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతూ ప్రశంసలు అందుకుంటున్నాయి. ఫ్యాషన్ పరంగానే కాకుండా నటిగా కూడా అవ్నీత్ కౌర్ తనదైన ముద్ర వేస్తోంది. నవాజుద్దీన్ సిద్ధిఖీతో కలిసి నటించిన ‘టికు వెడ్స్ షేరు’లో ఆమె ప్రదర్శనకు మంచి స్పందన లభించింది. ప్రస్తుతం పలు సినిమాలు, డిజిటల్ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న అవ్నీత్, తన నటనా వైవిధ్యాన్ని మరోసారి చూపించేందుకు సిద్ధమవుతోంది. టెలివిజన్ నుంచి సినిమాల వరకు సాగిన ఆమె ప్రయాణం యువతకు ప్రేరణగా నిలుస్తోంది.

## విజయ్‌కు హైకోర్టు షాక్...

### రూ.1.50 కోట్ల ఆదాయపు పన్ను జరిమానా యథాతథం

కోలీవుడ్ అగ్ర నటుడు విజయ్ దళపతికి మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆదాయపు పన్ను ఎగవేత కేసులో విధించిన రూ.1.50 కోట్ల జరిమానాను రద్దు చేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో చట్టపరమైన లోపాలు లేవని న్యాయమూర్తి జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి స్పష్టం చేశారు. కేసు వివరాల్లోకి వెళ్తే, 2015-16 ఆర్థిక సంవత్సరానికి విజయ్ తన ఐటీ రిటర్న్‌లో సుమారు రూ.35.42 కోట్ల ఆదాయం చూపించారు. అయితే అదే కాలంలో ‘పులి’ సినిమా ద్వారా వచ్చిన సుమారు రూ.15 కోట్ల మొత్తాన్ని ఖాతాల్లో నమోదు చేయలేదని ఆదాయపు పన్ను శాఖ గుర్తించింది. 2015లో విజయ్ నివాసంలో జరిగిన సోదాల్లో లభించిన పత్రాల ఆధారంగా ఈ అంశం వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో 2022లో ఐటీ శాఖ రూ.1.50 కోట్ల జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విజయ్ హైకోర్టును ఆశ్రయించగా, తొలుత కోర్టు మధ్యంతరంగా స్టే ఇచ్చింది. అనంతరం ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు గత నెలలో తీర్పును రిజర్వ్ చేసి, తాజాగా పిటిషన్‌ను కొట్టివేసింది. విజయ్ తరఫు న్యాయవాది వాదన ప్రకారం, చట్టం ప్రకారం 2019 జూన్ 30లోపు జరిమానా ఉత్తర్వులు రావాల్సి ఉండగా, ఆలస్యంగా 2022లో జారీ చేయడం చెల్లదని పేర్కొన్నారు. అయితే ఆదాయపు పన్ను శాఖ తరఫు న్యాయవాది, నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకున్నామని కోర్టుకు వివరించారు. ఈ వాదనలను పరిశీలించిన న్యాయస్థానం, ఐటీ శాఖ నిర్ణయాన్ని సమర్థించింది. తీర్పు అనంతరం విజయ్ తరఫు న్యాయవాది అప్పీల్‌కు అవకాశం ఇవ్వాలని కోరగా, అప్పీలేట్ అథారిటీని ఆశ్రయించే హక్కు విజయ్‌కు ఉందని న్యాయమూర్తి స్పష్టం చేశారు. దీంతో హైకోర్టు స్థాయిలో కేసు ముగిసినప్పటికీ, తదుపరి న్యాయపరమైన మార్గాలు ఆయనకు అందుబాటులోనే ఉన్నాయి.





Printed and published by Executive Director Aliminati Indra Reddy, on behalf of M/s Networth Media Private Limited. Printed at Colour Dot Graphics, Ali cafe X Road, Amberpet, Hyderabad-500013. Published at H. No. 6-3-569/2, unit 4A Fourth Floor, Kamadhenu, Rockdale compound, Somajiguda, Hyderabad-500082. Editor: Y. Narender Reddy. RNI No: TELTEL/2013/50413. email: mudradaily@gmail.com